

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 10 ఆగస్టు 2024 15 పేజీలు


# యువత వ్యవసాయం చేయడాన్ని నాముషిగా భావించరాదు

- ఆగస్టు 15 వరకు రెండు లక్షల రుణమాఫీ
- అర్హుడైన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలనే కృతనిచ్చయంతో ప్రభుత్వం పనిచేస్తుంది
- రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్



సూర్య చిగురుమామిడి

యువత వ్యవసాయం చేయడాన్ని నాముషిగా భావించరాదని, ప్రభుత్వం మెరుగైన వ్యవసాయం కొరకు కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్పిలుపునిచ్చారు. శుక్రవారం చిగురుమామిడి మండలం ఇందర్తి, ముదిమానిక్యం గ్రామాల్లోనీ రైతువేదికలలో నిర్వహించిన వ్యవసాయ, అనుబంధ రంగాల పథకాలపై అవగాహన సదస్సులో రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉదేశించి మంత్రి మాట్లాడుతూ, యువత వ్యవసాయం చేయడాన్ని నాముషిగా భావించరాదని, ఉన్నత చదువులు చదువుకొని ఐటీ ఉద్యోగాలు చేసేవారు కూడా వ్యసాయమే పరమావధిగా కొనసాగుతున్నారని. ప్రభుత్వం మెరుగైన వ్యవసాయం కొరకు కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ, ప్రభుత్వ పథకాల కొరకు ధరకస్తు చేసుకోవడంలో మరియు వ్యవసాయ అభివృద్ధి కొరకు బ్యాంకుల నుండి రుణాలను పొందడంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, (మిగతా 2లో)

# పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి మృతి

- ఇద్దరి పరిస్థితి విషమం
- మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రిలో విద్యార్థికి చికిత్స
- మరో విద్యార్థి నిజామాబాద్‌కు తరలింపు

సూర్య మెట్‌పల్లి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో సంచలన ఘటన జరిగింది. ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా.. ఓ విద్యార్థి ఆస్పత్రికి తరలించే లోపే మృతి చెందడం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. అసలు ఈ పాఠశాలలో ఏం జరుగుతుందో అర్థం కావట్లేదు. పది రోజుల క్రితమే ఒక విద్యార్థి పాముకాటుకు గురైన ఘటన (మిగతా 2లో)






## వన మహోత్సవ
# మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

- 147 హెక్టార్లలో సింగరేణి ఆర్జీ-3 ద్వారా మొక్కలు పెంపకం
- వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సూర్య, సెంటినరీ కాలనీ

వన మహోత్సవం క్రింద నాటే మొక్కల సంరక్షణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సింగరేణి ఆర్జీ-3 పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఆర్జీ-3 డివిజన్ బొగ్గు బ్లాక్ పరిధిలో నర్సరీని కలెక్టర్ సందర్శించి,మొక్కల పెంపకం విధానాన్ని తనిఖీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమం కింద చేపట్టిన మొక్కల పెంపకం లక్ష్యాలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం కింద ప్రస్తుతం సంవత్సరంలో సింగరేణి ఆర్జీ-3 పరిధిలో 147.6 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దీనికి అనుగుణంగా ఓబి వద్ద 23 హెక్టార్లు , బ్లాక్ ప్లాంటేషన్ కింద 121.6 హెక్టార్లు, అవెంజర్ ప్లాంటేషన్ కింద 3 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు (మిగతా 2లో)

# సూర్య కథనానికి స్పందించిన వైద్య అధికారులు

- తిప్పాయపల్లిలా ఇంటింటి సర్వే చేసి మెడికల్ క్యాంపు పెట్టిన వైద్య అధికారులు

సూర్య కొడిమ్యాల

సూర్య ఎఫెక్ట్

శుక్రవారం రోజు సూర్య పత్రికలో తిప్పాయపల్లిలో విజృంభిస్తున్న డెంగ్యూ అనే శీర్షిక ప్రచురణ కావడం జరిగింది. దీనికి వైద్య అధికారులు స్పందించి గ్రామంలో మండల వైద్య అధికారిణి పరమేశ్వరి ఆధ్వర్యం లో శుక్రవారం రోజు వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేశారు.అనంతరం గ్రామంలో రెండు ప్రాంతాలలో, డెంగ్యూ జ్వరాలు వ్యాప్తిస్తున్న ప్రాంతంతో పాటు గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద మెడికల్ క్యాంపు (మిగతా 2లో)






# వేములవాడ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

8లో

సూర్య వేములవాడ



# యువత వ్యవసాయం చేయడాన్ని నాముషిగా భావించరాదు

(మొదటి పేజి తరువాయి)

హుస్నాబాద్ ఏమెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ అధికారుల ద్వారా సహకరించడం జరుగుతుందని. దరఖాస్తు దారుడు పథకం కొరకు దరఖాస్తు చేసిన నాటి నుండి ఆ పథకం లబ్ధిదారునికి చేరే వరకు పూర్తి బాధ్యత మాదేనని హామీచారు. ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అందులో మొదట లక్ష, తరువాత లక్షన్నర ను ఆగస్టు 15 వరకు రెండు లక్షల రుణమాఫీని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రుణమాఫీ అమలులో ఆధార్ లింకేజీ, రేషన్ కార్డు, మరేదైనా సాంకేతిక సమస్యల కారణంగా అర్హులైన లబ్దిదారుడు ఇబ్బందిలకు గురికాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, రుణమాఫీ ఇబ్బందులు గురించి వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాత పూర్వకంగా తెలియజేసినట్లైతే వారు ఆ సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తారని, అవసరమైతే హైదరాబాద్ లోని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తారన్నారు. అర్హుడైన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలనే కృతనిచ్చయంతో ప్రభుత్వం పనిచేస్తుందని, పథకాలు చేరడంలో ఆలస్యమయ్యిందని రైతులు ఆందోళన చెందకూడదని స్పష్టం చేశారు. 2004లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి లక్షల రుణమాఫీ చేస్తే, ఇప్పుడు దేశంలోనే మొదటి సారి 2 లక్షల రుణమాఫీని చేయడం జరుగిందని తెలిపారు. 200 యూనిట్ల కరెంటును ఉచితంగా అందించడం జరుగుతుందని, ఇందులో కూడా అర్హత ఉండి పథకం అమలులో ఇబ్బందులు ఎదుర్కొనే వారి కొరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గాని లేదా విద్యుత్ కార్యాలయంలో గాని దరకాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులందరూ ఒకే విధమైన వరి లాంటి పంటను కాకుండా కోతుల బెడద, భారీవర్షాల వంటి వాటితో నష్టం వాటిల్లని అయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ పామ్ ను ఒకసారి నాటితే మూడవ సంవత్సరం నుండి మొదలుకొని ముప్పై సంవత్సరాల వరకు రైతుకు లాభాలను అందిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా పెరటికొళ్ల పెంపకం, మునగ, డ్రాగన్ ఫ్రూట్ పండ్ల సాగు, గొర్రెలు, చేపల పెంపకం మొదలైన వాటిని ప్రారంభించేలా చూడాలని, రైతులు ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చివరగా రైతు వేధిక వద్ద మంత్రి మొక్కను నాటారు. అనంతరం రైతుల కొరకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలు తద్వారా రైతులకు చేకూరే లబ్ది తదితర విషయాలను గురించి ఆయా శాఖల అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్, పాశుసంవర్ధక శాఖ అధికారి పి. శ్రీనివాస్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆర్. శ్రీనివాస్, సెరికల్చర్ అధికారి రషీద్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందించిన వైద్య అధికారులు

(మొదటి పేజి తరువాయి)

నిర్వహించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామం లో గత కొన్ని రోజుల నుండి డెంగ్యూ జ్వరాల తో పాటు వైరల్ జ్వరాలు అధికమవుతున్నాయి.గ్రామానికి చెందిన కొంత మంది కి ఇప్పటికే డెంగ్యూ జ్వరం సోకి ఆసుపత్రిలో చికిత్స పొంది డిచ్చార్జ్ అయినారు. మరి కొంత మంది ప్రస్తుతం కరీంనగర్, జగిత్యాల ల లోని ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్నారు. కొడిమ్యాల మండల వైద్య అధికారిణి డాక్టర్ పరమేశ్వరి ఆధ్వర్యం లో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేసి లార్వాను పారవేయడం జరిగింది.ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత ను పాటించాలి వ్యక్తి గత పరిశుభ్రత లను పాటించాలి అని స్తానిక ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరం వచ్చిన వారినుండి రక్త నమూనాలను సేకరించి టెస్టులకు పంపించడం జరిగింది. జ్వరం తో బాద పడుతున్న వారిని పిహెచ్ సి కి పంపించాలని మండల వైద్య అధికారిణి పరమేశ్వరి వైద్య సిబ్బంది కి సూచించారు. తిప్పాయపల్లి లొ విజృంభిస్తున్న డెంగ్యూ అనే శీర్షిక సూర్య పత్రిక లో ప్రచురణ అయిన కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించిన మండల వైద్య అధికారిణి పరమేశ్వరి నీ వారి సిబ్బంది నీ వైద్య గ్రామ ప్రజలు అభినందించారు.

**- ఇంటింటి సర్వే చేసి టెస్టులు చేశాం మెడికల్ క్యాంపు పెట్టాం...**

**- డాక్టర్ పరమేశ్వరి మండల వైద్య అధికారిణి**

గ్రామం లో ఇంటింటి సర్వే చేస్తున్నాం జ్వరంతో బాద పడుతున్న వారి నుండి రక్త నమూనాలను సేకరించి టెస్టులకు పంపించడం జరిగింది.జ్వరం తో బాద పడుతున్న వారిని పిహెచ్ సి కి పంపించాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత%శీ% గా ఉండే విధంగా చూసుకోవాలి ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలి అని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతి కార్యదర్శి బుచ్చయ్య ఆధ్వర్యం లో గ్రామ పంచాయతి సిబ్బంది తో పాటు కూలీలతో డ్రైనేజీలు, క్లిన్ చెపియ్యడం జరిగింది.గ్రామంలో ఉన్న ప్రధాన రహదారి తో పాటు వార్డు లలో గల్లిలలో గడ్డి చెక్కించడం జరిగింది.

**-సూర్య పత్రిక యజమాన్యాన్ని, విలేఖరిని, అభినందించిన గ్రామ ప్రజలు.**

తిప్పాయపల్లి గ్రామం లోని ప్రముఖులు,యువకులు,ప్రజలు,మహిళలు, రైతులు స్పందిస్తూ సూర్య పత్రిక యాజమాన్యానికి, సూర్య పత్రిక విలేకరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అభినందించారు. సూర్య పత్రిక లో ప్రచురణ జరిగిన గంటల వ్యవధి లోనే వైద్య అధికారులు స్పందించి గ్రామానికి రావడం అనేది సూర్య పత్రిక యాజమాన్యం, సూర్య పత్రిక విలేకరి ఎఫెక్ట్ అని గ్రామ ప్రజలు అన్నారు.ప్రజల కోసం ప్రజా సమస్యల పై నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమస్యలను వెలికి తీసి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తున్నా సూర్య పత్రిక యాజమాన్యానికి, సూర్య పత్రిక విలేకరికి గ్రామస్థులు అభినందించి కృత్జతలు తెలిపారు. భవిష్యత్తు లో కూడా ఇలాంటి ప్రజా సమస్యల పై దృష్టి పెట్టీ మరింత ఉత్సాహం తో సమస్యలను వెలికి తీసి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయాలని తిప్పాయపల్లి గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమం లో మండల వైద్య అధికారిణి పరమేశ్వరి, సిహెచ్ వో రాజశేఖర్, జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి అయిల సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి అవారి శ్రీధర్, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ మహిపాల్, గ్రామ పంచాయతి కార్యదర్శి బుచ్చయ్య,హెచ్ వి లు వె%శీ%కట నర్సమ్మ,అలివేలు, హెల్త్ అసిస్టెంట్ లు విష్ణువర్ధన్,లచ్చయ్య, ఎఎన్ఎం లు లత, వనలక్ష్మి, సంయుక్త, అశా వర్కర్లు విమల, జ్యోస్న, సునిత, అనిత,వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటుతో రైతులకు మేలు

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు తో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం గుల్ల పెట్ గ్రామంలో జగిత్యాల నీలకంట రైతు ఉత్పత్తి దారుల కంపని లిమిటెడ్ సొసైటీ ని శుక్రవారం ప్రారంభించారు.అనంతరం వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.గతం లో వ్యవసాయం ఇప్పటి వ్యవసాయానికి చాలా తేడా ఉందని, నూతన సాంకేతికత తో రైతులు అధిక దిగుబడులు పొందుతున్నారన్నారు. జగిత్యాల



నువ్వు పంటకు అనుకూలంగా ఉంటుంది అని రైతులు ఆ దిశగా ఆలోచన చేయాలని,డిమాండ్ ఉన్న పంట నువ్వులు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని అన్నారు..రైతుల సంక్షేమం కోసం ఏక మొత్తంగా 31 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేశారు..రైతు ఉత్పత్తి కేంద్రాలకు నాబార్డ్ సహకారం ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఆర్ శ్రీనివాస్,నాబార్డ్ డి డి ఎం దిలీప్ చంద్ర, సై%ా%టిస్ట్ రజనీ దేవి,గోన్య నాయక్, ఏ వో తిరుపతి నాయక్,సోసిటీ ఛైర్మెన్ దమ్మ గంగారెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్,నాయకులు పాలేపు రాజేంద్ర ప్రసాద్,నారాయణ రెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి, జక్కుల తిరుపతి, సురేందర్ రెడ్డి,దశరథ రెడ్డి, చిర్ర నరేష్,దమ్మ రాజీ రెడ్డి,రౌతు గంగాధర్,ఆరే తిరుపతి, రైతులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి మృతి

(మొదటి పేజి తరువాయి)



మరవకముందే మళ్ళీ అదే పాఠశాలలో అస్వస్థతతో విద్యార్థి చనిపోవడం కలకలం రేపుతోంది. శుక్రవారం తెల్లవారుజామున ముగ్గురు 6వ తరగతి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటకు చెందిన అనిరుద్ ( 12) తెల్లవారుజామున 3 గంటలకు కడుపు నొప్పితో బాధపడగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే అతను చనిపోయాడు. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మొండి మోక్షిత్ (13) ను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. మల్యాల మండలం తాటిపెల్లి గ్రామానికి చెందిన హేమంత్ యాదవ్ (12) కు స్థానిక మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

**ఒక సంఘటన మరవకముందే..మరొకటి**

గత పది రోజుల క్రితమే ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురై ఓ విద్యార్థి చనిపోయిన ఘటన మరువకముందే శుక్రవారం ఉదయం జరిగిన ఘటనతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతుంది. ఇంతకు గుర ుకుల పాఠశాలలో విద్యార్థి కడుపునొప్పితో చనిపోయాడా మరేదైనా కారణం ఉన్నదా అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇలా ఒక సంఘటన మరవకముందే మరో సంఘటన జరగడం ఓ ఇద్దరు విద్యార్థులు పది రోజుల వ్యవధిలో మరణించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందో ళనకు గురవుతున్నారు. దీంతో విద్యార్థులను తమ ఇంటికి తీసుకువెళ్తున్నారు.

**మొద్దు నిద్రలో ప్రభుత్వం.. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

గురుకుల పాఠశాలలో వసతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ మొద్దు నిద్రలో ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని పెద్దపూర్ గురుకుల పాఠశాలలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థి మృత దేహాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జడ్పీ చైర్పర్సన్ దావా వసంత తో కలిసి సందర్శించి, మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా విద్యార్థిని, నిజామాబాద్ ఆసుపత్రిలో ఉన్న విద్యార్థిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాల సంఘటన పై విచారణ చేపట్టి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందించాలని. అస్వస్థతకు గురైన విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం ఇలాంటి 11 సంఘటనలు జరిగిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని, ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి గురుకుల పాఠశాలలో సౌకర్యాలు కల్పించి. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పట్ల శ్రద్ధ చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వన మహొత్సవ మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజి తరువాయి)

అనువైన స్థలాలను గుర్తించి ఇప్పటి వరకు 70 వేల 480 మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. వన మహొత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటి,వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి పరిధిలో గ్రీనరీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, పచ్చదనం పెంపోందించడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, దీనిపై మరింత ఫోకస్ తో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్జీ-3 పరిధిలో ఇప్పటివరకు 616 హెక్టార్ల స్థలంలో దాదాపు 10 లక్షల పైగా మొక్కలు నాటడం జరిగిందని, వీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి నర్సరీ ద్వారా అవసరమైన మొక్కలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఓపెన్ కాస్ట్ వద్ద మొక్కలు నాటేందుకు గుర్తించిన స్థలంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సింగరేణి అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు కలిసి సుమారు 2350 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర.సుధాకర రావు అధ్యక్షత వహిం చారు. వన మహొత్సవంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యానికి గాను మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి పరిధిలో పచ్చదనం పెంచే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, పచ్చదనం పెంచడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతు ందని, దీనిపై మరింత దృష్టి సారించి పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శివయ్య, ఏ.పి.ఏ జనరల్ మేనేజర్ కొప్పు ల.వెంకటేశ్వర్లు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఏం.ఆర్.సీ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ఉపాధ్యక్షులు టి.నాగేశ్వర రావు, ఎస్.ఓ.టూ గుంజపడుగు.రఘుపతి,ఫారెస్ట్రీ డీజీఎం బానోత్.కర్ణ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు,ఉద్యోగులు,కాంట్రాక్టు ఉద్యోగులు, జేఎన్టీయూహెచ్ కళాశాల విద్యార్థులు, పెద్దపల్లి జిల్లా వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో వేలాది కోట్లు ప్రజాధనం దుర్వినియోగం

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో ప్రాజెక్టుల డిజైన్లు అంతా లోప బుయిష్టంగా చేపట్టారని వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. శుక్రవారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం నల్లగొండ జిల్లాలో గ్రేటర్ హైదరాబాద్ జలమండలి నిర్మిస్తున్న సుంకిశాల తాగునీటి పథకానికి సంబంధించిన వాల్ కూలడం బీఆర్ఎస్ హయంలో చేపట్టిన నాసిరకం పనులే కారణమని మండిపడ్డారు. వారి హాయంలో కట్టిందే కూలిందని, ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నాయకులు బద్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. సుంకిశాల వాల్ కూలిపోతే బీఆర్ఎస్ పార్టీ వాళ్లు ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు కాంగ్రెస్ సర్కార్ పై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత పదేళ్ల కాలంలో, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో రాష్ట్రంలో ఎవరేం చేశారో ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇష్టారాజ్యంగా డిజైన్లు, నాసిరకం పనుల వల్ల చేపట్టిన ప్రాజెక్టులు పనికి రాకుండా తయారయ్యాయని ఆరోపించారు. వేలాది కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, ప్రాజెక్టులు, పథకాలు 10 కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడేలా నిర్మించలేదని ధ్వజమెత్తారు. ప్రజలు, రైతులు నానా ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ఇన్నాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, సుందిళ్ల మాత్రమే నాసిరకం అనుకున్నామని, గత బీఆర్ఎస్ పాలకులు కట్టినవన్నీ అద్వానమేనని ప్రస్తుతం తెలుస్తున్నదని



తెలిపారు. వేలాది కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును పనికిరాకుండా చేశారని, నాసిరకం పనుల వల్లే రైతులకు ఇబ్బందికర పరిస్థితులు వచ్చాయని తెలిపారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, ఎవరెన్ని విష ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని వెలిచాల రాజేందర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నదని పేర్కొన్నారు. సీఎం విదేశీ పర్యటనలో భాగంగా వేలాది కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ను ప్రపంచంలోనే దీటైన నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

## పెరుకపల్లే పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం

**సూర్య సైదాపూర్**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లిలో స్వచ్ఛదనం - పచ్చదనం ఐదు రోజుల ముగింపు సందర్భంగా శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామ కార్యదర్శి, ఆరోగ్యశాఖ వారు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని పరిసరాలను శుభ్రపరచి,నిలువ ఉన్న నీటిని తొలగించారు.అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల దొంత శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటుచేసి ప్రజలకు స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన కల్పించారు.అనంతరం పెరకపల్లే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని పెరుకపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల,గొల్లగూడెం ప్రాథమిక పాఠశాల,గొల్లగూడెం అంగన్వాడి పాఠశాల,శివరాంపల్లి, సర్వాయిపేట,ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు బహుకరించారు.పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు,ఆయా పాఠశాలలకు డిక్షనరులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ కమిటీ అధ్యక్షురాలు లక్కర్స్ పద్మ,గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్,ఏఎన్ ఎమ్ వరంద,తాజా మాజీ సర్పంచ్ బత్తుల కొమురయ్య,గొల్లగూడెం గ్రామపంచాయతీ మురళి,తాజా మాజీ ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, బోళ్ల శంకరయ్య,బుచ్చయ్య, పోతరాజు శ్రీనివాసులు, పోతరాజు ఈశ్వరయ్య, జక్కోజు బుచ్చయ్య,ఉపాధ్యాయులు అంజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, హై స్కూల్ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవం

**సూర్య కరీంనగర్ టౌన్**




ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవం పుష్కరించుకొని కరీంనగర్ జిల్లా ట్రైబల్ డిపార్ట్మెంట్ అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ పాల్గొన్నరు. కరీంనగర్ విద్యానగర్ లో ట్రైబల్ అధికారులు అధికారికంగా గిరిజన ఆదివాసి దినోత్సవం నిర్వహించిన కార్యక్రమంలో భాస్కర్ నాయక్ మాట్లాడుతూ 1982 ఆగస్టు 9న జెనీవాలో అడివి వనరుల హక్కుల సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూపుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఆదివాసుల కోసం కూడా ఒకరోజు ఉండాలని ఐకరాజ్యసమితి నీ కమిటీ కోరగా ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్యసమితి ఆముదం తెలిపిసంవత్సరం ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం 1994లో ఐక్య రాజ్య సమితి ఆగస్టు 9న ప్రపంచ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం గా ప్రకటించింది... ఊహించని వేగంతో దూసుకు వెళ్తున్న ప్రపంచం ఒకవైపు సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ మార్మూల గ్రామంలో మగ్గిపోతున్న ఆదివాసుల మరోవైపు ఆదివాసులను అభివృద్ధిలో భాగం చేయాలి సంస్కృతి సంప్రదాయాల్లోని జ్ఞానాన్ని ప్రపంచాన్ని పరిచయం చేయాలి అని అన్నారు. గిరిజన ఆదివాసి జాతి కోసం హక్కుల కోసం ఎన్నో రకాల ఉద్యమాలు చేసి అమరులైన కుటుంబాలకు జోహార్లు తెలుపుతూ... మహనీయుల బాటలో వారి సిద్ధాంతాలు ఆశయ సాధనలో అడుగుజాడలో యువత నడవాలని కోరుకునారు.



## హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### - బిజెపి

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 11 నుండి 15 వరకు జరిగే హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం జయప్రదం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహ రాజు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధుల మహనీయుల విగ్రహాలు అలంకరణ, జాతీయ గీతం ఆలపించడం, బైక్ ర్యాలీ నిర్వహించడం, దేశ విభజన గాయాల స్మారక దినోత్సవం నిర్వహించడం, ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరేసి దేశభక్తిని చాటాలని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల సంజీవ్, తూర్పాటి రాజు, సబ్బని రమేష్, యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవరెడ్డి, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రావుల వేణు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బోరగాల సారయ్య, పడారి కొమురయ్య, రమేష్, మునిగంటి నాగరాజు, క్యాస వెంకటేష్, గుండేటి భార్గవ్, రాజేష్ ఖన్నా, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శుక్రవారం హుజురా బాద్ పట్టణంలోని గణేష్ నగర్ లో ఆదివాసి తోటి (బర్డు గోండ్) సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు షి షెడమాకి బిక్షపతి ఆదివాసి ఆరాధ్యుడైన కొమురం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలైన ఆదివాసీల జీవన స్థితిగతులు వేటికీ మారలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆత్రం శోభన్, ఆత్రం సదానందం, గీయడం అశోక్, సోయం సమ్మయ్య, సురేష్, శ్రీనివాస్, గుర్రాల గిరిబాబు, అజయ్, సతీష్, అశోక్, షేడమాకి, ప్రతాప్, రాజేష్, వినీల్, కృపాకర్, గెడం జయ, శడమాకి సబిత, ఆత్రం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

### ఎరుకల సంఘం ఆధ్వర్యంలో......

తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూతాడి కుమారస్వామి, ఉపాధ్యక్షులు కూతాడి కుమారస్వామి, మానుపాటి మల్లేశం, కోశాధికారి కుతాడి కుమార్, లొకిని పూర్ణచందర్, దుగ్యాల జగదీశ్వర్, కుర్ర అంజి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని నాగేంద్ర స్వామి దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. నాగుల పంచమిని పురస్కరించుకొని దేవాలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేయడానికి భక్తులు తెల్లవారుజామునుండే క్యూ కట్టారు. భారీ ఎత్తున మహిళలు పుట్టలో పాలు పోయాడానికి, నాగేంద్ర స్వామిని పూజించడానికి, తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకోవడానికి తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయ కమిటీ వారు చక్కటి ఏర్పాట్లను నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.




## వేతనాలు ఇవ్వాలని నిరసన

**సూర్య, హుజురాబాద్**

గత నాలుగు నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని, వెంటనే తమకు వేతనాలు ఇవ్వాలని కోరుతూ హాస్పిటల్ కార్మికులు శుక్రవారం హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ ముందు నిరసన తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం చేయాలని, లేని పక్షంలో ఆందోళన తీవ్రతను చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొం డూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటిషు పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 1942 లో మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం అని అన్నారు.క్విట్ ఇండియా ఉద్యమ చరిత్రను నేటికీ ఈ దేశ ప్రజలు గుర్తించడం వెనక కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్ర ఉందని, ఈ సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఎగురవేసి క్విట్ ఇండియా దినోత్సవంలో పాల్గొన్న త్యాగ వీరులను స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్, నాయకులు మాచర్ల ప్రసాద్, మల్యాల సుజిత్ కుమార్, కల్వల రామ్ చందర్, ముస్తాక్ అహ్మద్, పులి ఆంజనేయులు గౌడ్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మడుపు మోహన్, విక్టర్, లింగంపల్లి బాబు, హైమాద్ అలీ, కుర్రపోచయ్య, వెన్నం రజిత రెడ్డి, దన్నసింగ్, కామ్రెడ్డి రాంరెడ్డి, వంగల విద్యాసాగర్, మాలోతు మహాలక్ష్మి ,హస్తపురం తిరుమల, మాదాసు శ్రీనివాస్, పర్వత మల్లేశం, హస్తపురం రమేష్ , పోరండ్ల రమేష్, కుంభాల రాజ్ కుమార్, అజీమ్, షబానా మహమ్మద్, షహీన్నా, నెల్లి నరేష్ ,పెద్ది గారి తిరుపతి, రాచర్ల పద్మ ,హనీఫ్, కొట్టే కోల ప్రభాకర్, గంగుల దిలీప్ కుమార్, మంద మహేష్, లైక్, చోటు, కలీం, శిల్పా, జొన్నల రమేష్, చింతల కిషన్, పాల్గొన్నారు.



## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసు కుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## పాస్ పోర్ట్ పోయినది

రేషం శేఖర్ S/o రేషం రాములు H. No.2-17 R/o సముద్ర లింగాపూర్ మం. గంభీరావుపేట్ జిల్లా. రాజన్న సిరిసిల్ల అను నేను సముద్ర లింగాపూర్ గ్రామం నుండి బస్సులో కామారెడ్డికి వెళుతున్న క్రమంలో నా యొక్క పాస్ పోర్ట్ పోయినది. దొరికినవారు 95813 08238 నెంబర్ సంప్రదించగలరు



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శనివారం 10 ఆగష్టు 2024 

# ఆదివాసీల అభ్యున్నతి కోసం కృషి చేయాలి

## -ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**సూర్య ,రాయికల్**

రాయికల్ పట్టణంలోని కొమురం బీమ్ చౌరస్తాలో 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని" ఆదివాసీ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కురిసేంగ వేణు మాట్లాడుతు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,జల్ జంగన్ జమీన్ అనే నినాదం నైజం మెడలు వంచి ఆదివాసీ శూరత్వాన్ని ప్రపంచానికి ఛాటిన మహా యోధుడు కొమురంం భీమ్ అని ఆయన అన్నారు. జగిత్యాల జిల్లాలోని చిన్నకోల్వాయి గ్రామంలో ఆదివాసీ గొండులకు సర్వేనెం:306 భూములను అట్టి గ్రామ ఆదివాసీ లకు పంపిణి చెయ్యాలని, రాయికల్ మండలంలోని ఆదివాసీ ద్యావన్ పల్లి గొండు గుడానికి దారి,చెలక గూడెం ,గడ్డి గూడెం,లోయ గూడెం లు కలిపి ప్రత్యేక గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయ్యాలని,ధర్మాజిపేట్ ,వస్తాపూర్ నాయకపోడ్ కులస్తులకు భూములు



పంపిణి చెయ్యాలని,జగిత్యాల జిల్లాలో సంపూర్ణ గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాటు చేసి మంగేలా మార్శన్,గూడలను గిరిజన పంచాయతీగాఏర్పాటు చెయ్యాలని ఆయన అన్నారు. యువతకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలని,నాయకపోడ్ కులానికి ప్రత్యేక జివో తేవాలని,ట్రైబల్ పివీటిజిలను కేటాయించి, ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలని,జిల్లా పరిధిలోనే పూడూరు లో ఎస్టీ తోటి కులస్తుల గా చెలామణి అవుతున్న నకిలిలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లోయ గుడెం కు విద్యా,వైద్య సౌకర్యం కల్పించాలని,రాయికల్ లో స్మశాన వాటిక కు భూమి ఇప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రామానికి ముఖ్య అథిగా హాజరు అయిన పురపా లక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు అడవిలో నివసించే ఆది వాసీల సంసృతి విభిన్నంగా ఉంటుంది అని,ఎస్సి వర్గీకరణ జరిగినట్లు ఎస్టీ వర్గకరణ జరిగితే ఎస్టీ కులాలు అభివృద్ధి చెందుతాయని,ఆదిశగా ముందుకు సాగితే మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం తహసీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యుం మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలను ఆదివాసులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకపోడ్ సంఘం జిల్లా నాయకులు ఆత్రం రవిందర్,స్థానిక నాయకులు బన్న సంజీవ్,కురిసేంగ రాజు,కురిసేంగ ప్రసన్న కుమార్, దులూరి ప్రసాద్,మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ ,విశ్వహింద్ పరిషత్ నాయకులు కాయితి గంగాధర్,ధర్మజాగరణ సమితి నాయకులు తిరుకోవేల సురేంధర్,మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థుల మృతి

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో గణాధిత్య మరణించి పదిహేను రోజుల వ్యవధి లోనే మరో విద్యార్థి అనిరుద్ చనిపోవడం మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థత కు గురి కావడానికి ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యమే కారణమని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికేల నవీన్ అన్నారు. అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లనే విద్యార్థులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గురుకులంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహిం చాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ వైద్య పరీక్షలు చేయించకుండా నిర్లక్ష్యం వహించినటువంటి ఆ గురుకుల పాఠశాల యజమాన్యం సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణ జరిపి అనుభవమున్న ఉపా ధ్యాయులను ప్రిన్సిపాల్ లను నియమించాలని చనిపోయినటువంటి విద్యా ర్థుల కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కలుషిత మైన టువంటి ఆహార పదార్థాలను వినియోగించడం ద్వారానే విద్యార్థులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని సంబంధిత అధికారులు తక్షణమే హాస్టల్లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**సూర్య ధర్మపురి**



మండల కేంద్రంలోని శ్రీ వాణీ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నాగసాకి డే సందర్భంగా ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వ హించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, జెడ్సీ డా. రామకృష్ణ, కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ సంగనభట్ల సంతోషి, లయన్స్ క్లబ్ సభ్యులు అప్పాల రాజలింగం, కట్ట శ్రీహరి, ఉపా ధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ని ప్రధాని చేయటమే

### యూత్ కాంగ్రెస్ లక్ష్యం అజయ్ గౌడ్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి, మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, కెడిసిసిబి మాజీ డైరె క్టర్ మల్లికార్జున్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, మాజీ ఎంపీటీసీలు చంద్రమోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొండూరి రాజేష్, సుల్తాన్, కళ్యాణ్, సాయి కుమార్, సాయి కృష్ణ, , జమల్పురి నిఖిల్, సుజిత్, కిషన్ రెడ్డి, కంచర్ల రవి, పర్లపెల్లి ప్రసాద్, చిలువేరి ప్రసాద్, గాజుల శంకర్ గౌడ్, కవ్వం మధు, లక్ష్మారెడ్డి, జిల్లెల వంశీ, తిరుపతి రెడ్డి, కందుల గంగా ధర్, క్యాదాసి చందు,ఎగుర్ల మహేష్, రమేష్ , చిర్ర ప్రసాద్, పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య ధర్మపురి**



అఖిల భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక నంది విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకల్లో లక్ష్మణ్ కుమార్ పాల్గొని యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, సీపతి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు తీర్చాల్సిందే

### పాత్రికేయులకు సంఘీభావం తెలిపిన ప్రజా సంఘాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో పాత్రికేయులు చేపట్టిన నిరవధిక నిరసన కార్యక్రమం శుక్రవారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి వివిధ రకాల ప్రజాసంఘాల నాయకులు హాజరై మాట్లాడుతూ పాత్రికేయులు చేపడుతున్న నిరసన కార్యక్రమాలు న్యాయమైన కోరికలే అని ప్రజాస్వామ్యబద్ధంగా రావాల్సిన హక్కు లేని పాత్రికేయులకు ఇళ్లస్థలాలు సమకూర్చడం ప్రభుత్వ బాధ్యత అని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత్రికేయుల డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించకపోతే జర్నలిస్టుల పక్షాన ఎంతవరకైనా పోరాటం చేస్తామని పలువురు ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మహేందర్, రాజమౌళి, శ్రీనివాస్, సాగర్, శ్రీనివాస్, సంఘ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు సామ నారాయణ రెడ్డి, అక్కినపల్లి కాశీనాథం, ఓరుగంటి భార్గవ్, నాయకులు రైతు సంఘం నాయకులు వేముల విక్రం రెడ్డి, షేర్ల మహేందర్, లక్ష్మీనారాయణ, కమలాకర్ రావు, కరుణాకర్, సతీష్, విహెచ్ పి హిందు వాహిని నాయకులు వేముల సంతోష్, ఎంఐఎం నాయకులు ఎండి యూనిస్ నదీమ్, నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. దీక్ష శిబిరంలో పాల్గొన్న ఎల్లాల రాజేందర్ రెడ్డి, బద్ధం నారాయణరెడ్డి సిరిసిల్ల వేణు గోపాల్, కడార్ల రంజిత్, నీరటి గంగాధర్, సాదుల రవి, మ్యాదరి నరహరి లకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో టి. యు.డబ్ల్యూ.జే,జిల్లా అధ్యక్షులు చిటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ ప్రదీప్ కుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగుల గోపాల చారి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయ లక్ష్మి, పీసీసీ సభ్యులు బండ శంకర్, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలాన్ని వణికిస్తున్న డెంగ్యూ

### ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్న భాదితులు

**సూర్య ఎండపల్లి**




ఎండపల్లి మండల వ్యాప్తంగా డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి.భారీగా కురిసిన వర్షాలకు పారిశుధ్య లోపంతో గ్రామాల్లో ఇంటికోకరు విష జ్వరాల బారిన పడుతున్నారు.నిన్నమొన్నటి వరకు కరోనా మరణమృదంగం మోగించగా డెంగ్యూ జ్వరాలు రోగులను వణికిస్తున్నాయి. జ్వరాలతో అటు ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులకు జ్వర పీడితులు క్యూ కడుతున్నారు.రోజూ పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నా అధికారులు మాత్రం అవేమీ లేవని చెప్పడం కొసమెరుపు ప్రైవేట్ ఆసుపత్రులు డెంగ్యూ రోగులతో కిటకిటలాడుతున్నాయి. జ్వరం, జలుబు వంటి లక్షణాలతో ప్రజలు సతమతమవుతుండగా, జ్వరం వచ్చిన ఒక్కరోజుకే ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోతుండడంతో రోగులు ఆం దోళన చెందుతున్నారు. అలాగే చాలామంది పచ్చకామెర్ల బారినపడుతున్నారు. అదే విధంగా చిన్నపిల్లల్లో కూడా దగ్గు, జలుబు, జ్వరం విపరీతంగా రావడంతో వారికి పరీక్షలు నిర్వహిస్తే డెంగ్యూ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఒక్క పాత గూడూరు గ్రామంలోనే అధికారికంగా 3 కేసులు నమోదు కాగా అనధికారికంగా పదుల సంఖ్యలో నమోదు అయ్యాయని గ్రామస్థులు తెలిపారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం పడకేసిందని జ్వరాల నివారణకు గ్రామంలో దోమల స్ప్రే చెత్త తొలగింపు మురుగు కాలువల తొలగింపు వంటి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.పెద్ద సంఖ్యలో రోగులు ఆ సుపత్రులకు వస్తుండడంతో సమీపం లోని రాజారాం పల్లి, ధర్మారంలోని ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. కొంత మంది కరీంనగర్ కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరచి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మండలంలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి చౌదరి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ, అంబటి రాధకృష్ణ, అర్జున్, కుంభం మహేష్, కలిగోట సతీష్, జగదీష్, రాము, అనిల్ తదితరులు ఉన్నారు.

# క్యాడర్ లేకున్నా లీడర్ గా అలుపెరుగని సేవలు

**-పార్టీ ఉనికి లేకున్నా పచ్చ జెండా కే జై -పార్టీ సేవల కోసం ఆస్తులు ఆవిరి -42 ఏళ్లుగా పార్టీ మారని నేత**

సూర్య- కోరుట్ల



ఉత్తర తెలంగాణలో తనదైన ముద్ర వేసుకొని నిలబడ్డ స్వార్థం లేని ఏకైక నాయకుడు అతడు పసుపు పార్టీ తో వీడని అనుబంధం ఇద్దరు ముఖ్యమంత్రులతో కలసి సుదీర్ఘ ప్రయాణం, కోరుట్ల నియోజకవర్గంలో టిడిపి అంటే మానుక ప్రవీణ్ మానుక ప్రవీణ్ అంటే టిడిపి అనే విధంగా అనేక ఆటుపోట్లకనీ ఎదుర్కొని నిలబడ్డ ఏకైక వ్యక్తి మానుక ప్రవీణ్ అని చెప్పడంలో సంకోసించే వారే లేరు. 1982 సంవత్సరంలో సాధారణ కార్యకర్తగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరించిన ఆయన యువత అధ్యక్షునిగా నియోజకవర్గ ఇన్చార్జిగా అనేక బాధ్యతలు నిర్వర్తిస్తూ అధిక మార్లు కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన ఏకైక వ్యక్తి కోరుట్ల పట్టణానికి చెందినమానుక ప్రవీణ్ కుమార్. అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదవ సభ్యునిగా టిడిపి సభ్యత్వం తీసుకోవడం నాడు ఎత్తిన జెండా నేటి వరకు పార్టీలు మారిన ,ప్రభుత్వాలు మారిన ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిలబడ్డ వ్యక్తి మచ్చలేని గొప్ప నాయకుడు మానుక ప్రవీణ్ కుమార్ అని ఇతర పార్టీల నాయకులు మేధావులు ప్రజలు ప్రశంశలు గుప్పిస్తుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు కర్షకులు శ్రామికులు కష్టాల్లో ఉండడం చూసి చలించిపోయి వారి కష్టాల్లో పాలుపంచుకొని వారికి ఒక కుటుంబ పెద్దవలే కొండంత ధైర్యాన్నిచ్చి కొన్ని సందర్భాలలో పార్టీతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ సిద్ధాంతాలను సైతం గౌరవిస్తూ పేద సామాన్య మధ్య తరగతి ప్రజలలో చక్కని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాడు. నాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ద్వారా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నత నాయకత్వ లక్షణ విలువలతో నాటి నుండి నేటి వరకు అనేక ఒడిదుడులను ఎదుర్కొని ఎలాంటి లాభాపేక్ష, స్వార్థం లేకుండా ఆయనతో పాటు తన కుటుంబ సభ్యులను కలుపుకొని పసుపుపచ్చ పార్టీ జెండాను మోస్తున్న మానుక ప్రవీణ్ కుమార్ కు సాటి మరొక్కరు లేరనడం లో సందేహమే లేదు. నాటి నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడు వారి పుట్టినరోజు ,పెళ్లిరోజు కార్యక్రమాలకు,



వారు పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఇక్కడ కార్యక్రమాలు రూపొందించి పేదలకు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వ హాస్పిటల్ లో పాలు, పండ్లు బ్రెడ్ అందజేసి నమ్మిన నాయకునికి తగిన శిష్యుడని నిరూపించుకున్నాడు.

**-ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం అందుకున్న మానుక ప్రవీణ్ కుమార్**

నాటి నుండి నేటి వరకు చేసిన చేస్తున్న సేవలకు గుర్తింపుగా నారా చంద్రబాబు నాయుడు 2024 సంవత్సరంలో కూటమి నేతృత్వంలో ఏర్పడ్డ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మానక ప్రవీణ్ కుమార్ కు ప్రత్యేక ఆహ్వాన పత్రిక పంపించారు. ఆయనకు నందమూరి కుటుంబంలో, నారావారి కుటుంబంలో విడదీయరాని అనుబంధం ఉందని పలువురు ఆయనతో కలిసి నడిచిన సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**– మానుక ప్రవీణ్ కుమార్ 42 సంవత్సరాల సుదీర్ఘ సీనియారిటీకి పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు దక్కేనా ?**

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతను చేసిన సేవలకన్నా అతనితో కలిసి పనిచేసిన నాయకులు అన్ని రంగాల్లో లబ్ధి పొందారు ఆయన పార్టీలో చేరే సమయానికంటే కొంత మంది వచ్చిన ఆయన కంటే వెనుక వచ్చిన వారు ఆయనను రాజకీయ పరంగా వెనక్కు నెట్టి వారు పదవులు చేపట్టి ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదని నానుడి సత్యాన్ని గ్రహించలేక మానుక ప్రవీణ్ ఏదో ఒక రోజు దైవ సంకల్పంతో నాకు అవకాశం వస్తుందని నిరీక్షిస్తూ తన జీవితాన్ని నమ్ముకున్న పార్టీ కోసం కుటుంబ ఆర్థిక పరిస్థితులను సైతం లెక్కచేయకుండా నమ్ముకున్న పార్టీ నమ్ముకున్న దైవం ఏదో ఒక రోజు ఏదో రూపంలో తనకు న్యాయం చేస్తుందనే దృఢ సంకల్పంతో ఎదురు చూస్తున్నాడు. ఇటీవల నారా చంద్రబాబు నాయుడు హైదరాబాదు కు వచ్చి తెలంగాణ లోని ముఖ్య నాయకుల తో పాటు సీనియర్ నాయకులతో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో నిర్వహించిన సమావేశానికి మానుక ప్రవీణ్ హాజరై గత 42 సంవత్సరాల నుండి పార్టీ కోసం తాను చేసిన సేవలను ఆల్బమ్ రూపంలో ఫోటోలతో పాటు సుమారు 20 ఆల్బమ్లను చంద్రబాబు నాయుడుకు అందజేశారు. వాటిని చూసి ప్రవీణ్ను అభినందించి ప్రవీణ్ చేసిన సేవలకు తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. నమ్ముకున్న పార్టీ ఆయన దైవ సంకల్పం అనుకూలించి అన్ని విధాల మేలు చేకూరాలని ఆయన సన్నిహితులు కోరుకుంటున్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**- కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు**

సూర్య, కొత్తపల్లి




స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజున రుద్రరాజు కౌన్సిలర్ మానుపాటి వేణుగోపాల్ 5వవార్డు లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అలాగే నాలుగో వార్డ్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమం లో పాల్గొని చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. అమున్సిపల్ చైర్మన్ రుద్రరాజు కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ అధికారులు అందరితో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రుద్రరాజు , కౌన్సిలర్ మానుపాటి వేణుగోపాల్ , జేరిపోతుల శ్రీకాంత్ చింతల సత్యనారాయణ రెడ్డి గండు రాంబాబు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రమేష్ రాథోడ్ వార్డు అధికారులు సాయికిషోర్, శరత్ కుమార్, రాజు, అశోక్ కుమార్, ANM, RPలు, ఆశాకార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో రాష్ట్రీయ బాల స్వస్థ ప్రోగ్రాం

సూర్య, చొప్పదండి

రాష్ట్రీయ బాల స్వస్థ ప్రోగ్రాంలో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండిలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు.చేతులను పరిశుభ్రంగా ఉంచుకొనుట,పోషక విలువలను రాష్ట్రీయ బాల స్వస్థ డాక్టర్స్ బృందం విద్యార్థులకు వాటి గురించి వివరించారు.అలాగే విద్యార్థుల ఎత్తు, బరువు, కంటి చూపు ఇతర పరీక్షలు చేశారు.బరువు తక్కువగా ఉన్న విద్యార్థులకు ఆహార నియమాలను సూచించారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఎలా ఉండవచ్చునని వివరించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ల బృందం డాక్టర్ సురేష్, డాక్టర్ శైలేంద్ర, డాక్టర్ ప్రతిభ, ఫార్మసిస్ట్ రాజశేఖర్, ఏ.ఎన్.ఎం. సారిక విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి విద్యార్థులకు పరిశుభ్రతను ఎలా పాటించాలో తెలియజేశారు. స్టాఫ్ నర్స్ ప్రమీల,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఆవిష్కరిద్దాం

**- బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్**

సూర్య -చిగురు మామిడి..



చిగురుమామిడి మండలం బొమ్మ పల్లి గ్రామంలో హర్ గర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని జాతి ఐక్యత, సమగ్రత పట్ల నిబద్ధతతో త కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలందరితో పాటు పార్టీ కార్యకర్తలు,ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా 'హర్ ఘర్ తిరంగ – తిరంగ యాత్ర'ను ఉత్సాహంగా జరుపుకోవాలని దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం చిగురుమామిడి మండలం బొమ్మనపెల్లి గ్రామంలో మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన హర్ గర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రజలు 'హర్ 'ఘర్ తిరంగ అభియన్' ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటున్నారని ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై ఆత్మగౌరవంతో త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తున్నారని అన్నారు. త్రివర్ణ పతాకం గొప్పతనాన్ని ఇనుమడింప చేయడానికి 'హర్ ఘర్ తిరంగ అభియన్' అనేది ప్రత్యేకమైన వేడుకగా మారింది అని అన్నారు. మండలంలోని ప్రజలు అందరు 14,15వ తేదీలలో ఇంటి పై జాతీయ జండా ఎగరవేసి దేశ భక్తిని చాటాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయడానికి హర్ గర్ తిరంగా మండల కోఆర్డినర్స్ గా కంది శంకర్, గంధే చిరంజీవి లను నియమించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,శక్తి కేంద్ర ఇంఛార్జి గంధే చిరంజీవి, చట్ల నాగరాజు,గాజుల నరేందర్ రెడ్డి,బండి సందీప్,గంగు అనిల్,పసుల రాకేశ్,పశూపుల హరీష్, పోతుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విధుల పట్ల అవగాహన కల్పించాలి

సూర్య జగిత్యాల



విద్యార్థులకు వారి విధుల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా భాధ్యతలను నిర్వర్తించే విధానాలను తెలియపర్చాలని తద్వారా సమాజంలో అగ్రగామిగా ఉండవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని క్రిష్ణానగర్ అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం క్యాప్టెన్స్, వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఇటీవల కాలంలో ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఎన్నికలు నిర్వహించడం వలన సంక్షేమం జరుగుతుందని, ప్రజలకు కావల్సిన అవసరాలను సమకూర్చవచ్చునని అభిప్రాయపడ్డారు. ప్రమాణస్వీకారం అనంతరం తోటి విద్యార్థులు ఎన్నికైన వారికి శుభాబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

సూర్య, చొప్పదండి




చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది రాజేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగన్న, మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, నాయకులు మావురపు రాములు, నిజానపురం చందు, సత్తు శ్రీనివాస్, నల్లాల అఖిల్, జహంగీర్, రాజన్నల తిరుపతి, కనకయ్య, పాలూరి ప్రసాద్, కళ్యానపు శ్రీనివాస్, బత్తిని తిరుపతి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణ,పారిశుధ్యం పట్ల అవగాహన

సూర్య, రాయికల్



స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రై డే సందర్భంగా నాలుగో వార్డ్ కౌన్సిలర్ తురుగా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి జ్వరం సర్వే చేయడం జరిగింది.ఈ సర్వేలో భాగంగా వాళ్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్,టాబ్లెట్స్ అందజేశారు. చుట్టూ పరిసరాలలో,డ్రైనేజ్ చుట్టూ శానిటేషన్ చేయించారు. విష జ్వరాల గురించి, దోమకాటు నివారణ,అలాగే ప్లాస్టిక్ నిషేధం గురించి అవగాహన కల్పించారు.వీధి కుక్కల బెడద గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ పోచయ్య,ప్రత్యూష, మెప్మా ఆర్పి రిజ్వాన,అంగన్వాడి టీచర్ రజిత, ఆశా వర్కర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతిపై విచారణ చేపడతాం

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

సూర్య మెట్‌పల్లి



మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మృతి, విద్యార్థులు అస్వస్థతకు గురైనట్టు సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలిపారు. పెద్దాపూర్ గురుకులంలో జరిగిన సంఘటనపై గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. పాఠశాల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై పూరి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని. జాయింట్ కలెక్టర్ ను ఫోన్ లో ఆదేశించారు. పది రోజుల వ్యవధిలో గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం బాధాకరమని, మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని. ఈ సంఘటనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి గురుకుల పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, విజయ్ పటేల్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

## - సీజనల్ వ్యాధుల నియంత్రణకే స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం

## - ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి.. సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. స్వచదనం.. పచ్చదనంలో భాగంగా ఆఖరి రోజు వన మహోత్సవాన్ని వేములవాడ అర్బన్ మండలం మారుపాక లో నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీఎఫ్ఓ బాలమణి హాజరై మొక్కలు నాటారు.అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు, స్వచదనం.. పచ్చదనం పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని గుర్తు చేశారు. ఇందులో



భాగంగా జిల్లాలోని మొత్తం 255 గ్రామాలు, 2 మున్సిపాలిటీల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని, పచ్చదనంతోనే ఆక్సిజన్ స్థాయి పెరుగుతుందని వివరించారు. ప్రతి ఇంటి పరిసరాలు స్వచ్ఛంగా.. పచ్చగా ఉండాలని ఆకాంక్షించారు. స్వచదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేతృత్వంలో విజయ వంతంగా పూర్తి చేశారని పేర్కొన్నారు . దీనికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలియజేశారు. వన మహోత్స వంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 2750 మొక్కలు నాటారు.కార్యక్రమాల్లో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డీఎం హెచ్ఓ వసంత రావు, అర్బన్ మహేష్ కుమార్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

## - భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి - ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో నాగుల పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఎల్లమ్మ దేవాలయం మహంకాళి దేవాలయం అచ్చయ్య గుడి గంగమ్మ ఆలయం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు. పంచమి రోజు నాగదోషం ఉన్నవారు నాగులకు పాలు పోసి పూజిస్తే దోషం నివారణ అవుతుందని భక్తుల నమ్మకం. ముఖ్యంగా నాగుల చవితి పంచమి రోజు నాగులకు అభిషేకం చేసి అలంకరించి పాలు పోసి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ.పంచమి సందర్భంగా దంపతులంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవత విగ్రహాల వద్ద పూజలు చేశారు.

# నిబద్ధత నిజాయితీగల కమ్యూనిస్టు బుద్ధదేవ్ భట్టాచార్య

**సూర్య సిరిసిల్ల టౌన్**

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని ఆయన నిబద్ధత నిజాయితీగల కమ్యూనిస్టు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు కొనియాడారు. శుక్రవారం సిరిసిల్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.స్కైలాబ్ బాబు మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని ఆయన యువజనుడి గా ఉన్నప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని సుదీర్ఘకాలంపాటు మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు.2000 నుంచి 2011 వరకు ముఖ్యమంత్రిగా పశ్చిమబెంగాల్‌కు సేవలందించారని వివరించారు.ఆ రాష్ట్ర అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని చెప్పారు.యువతకు ఉపాధి అవకాశాలను కల్పించానికి,పరిశ్రమలను నెలకొల్పడానికి క్రియాశీలకపాత్ర పోషించారని, మోడీ సర్కార్ పద్మభూషణ్ అవార్డ్ ఇస్తే సున్నితంగా తిరస్కరించారని చెప్పారు.వారి మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తు,కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్,జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల,కోడం రమణ,ఎరవెల్లి నాగరాజు, సూరం పద్మ,వివిధ ప్రజాసంఘాల నాయకులు సిరిమల్ల సత్యం,కుమ్మరి కుంట కిషన్,రాకేష్, ఆదిత్య,వేణు, శ్రీధర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్ సిని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ వో

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ వో డాక్టర్ రాజగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. స్వచ్ఛతనం పచ్ఛదనం గురించి అడిగి తెలుసుకున్నారు. సిహెచ్ వో రమేష్ హెచ్ఈవో లింగం ప్రియాంక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామ శివారు కాలువ లో ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందాడు, జోగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర వెంకటేష్ (35) అనే యువకుడు రెండు రోజుల క్రితం జోగాపూర్ గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వెళుతుండగా మూడపల్లి శివారులో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొని గుంతలోకి వెళ్ళింది దీంతో వెంకటేష్ కు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది,సమాచారం అందుకున్న చందుర్తి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శివాన్ని పోస్టుమార్టంకు తరలించారు, మృతుడికి భార్య కావ్య ఇద్దరు చిన్నారి కూతుర్లు ఉన్నారు. యువకుడి మృతితో జోగాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది, గత సంవత్సరం మృతుడి సోదరుడు కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

# ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

**సూర్య కోనరావుపేట**



అనారోగ్యంతో బాధపడుతూ ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోనరావుపేట గ్రామానికి చెందిన గొట్టే మహేష్ (34) గత కొంతకాలంగా హెర్నియా జబ్బుతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో నొప్పి భరించలేక ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం తల్లి లేచి చూసేసరికి దూలానికి వేలాడుతూ విగతజీవిగా ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతుని తల్లి గొట్టే వెంకవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా వంగూరి దిలీప్

**సూర్య ముస్తాబాద్**



కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన వంగూరి దిలీప్ ను ఈ రోజు చికోడ్ గ్రామములో గున్నాల రాజు కుమార్ గౌడ్ ఆధ్వర్యములో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగానీ మనోహర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, చికోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బనుక నాగరాజు,కొప్పు లక్ష్మణ్,ఎండీ జహ0గిర్,యాదగిరి, పీట్ల ఎల్లం, గూన్నాల గణేష్ గౌడ్,ఆశ సురేష్,నరేష్,షరీఫ్, కిట్టు,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత వాహనాలను ప్రజలు ఆచరించాలి

## మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య. ఇల్లంతకుంట**



కాలుష్యరహిత వాహనాలను ఆచారించి, ప్రోత్సాహించాలని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ముస్కానిపేట వెళ్లే ప్రధాన దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడిఎంఎస్ ఈ బైక్స్ శ్రీ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్ వారి నూతన షోరూం ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య రహిత వాహనాలను ప్రజలు వినియోగించాలని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు.దేశంలో బ్యాటరీ బైక్స్ ల వినియోగం ఎక్కువగా ఉందని ,పెట్రోల్, డీజిల్ వాహనాలతో కాలుష్యం సంభవిస్తుందని, ఈ బైక్స్ ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు.వినియోగదారులు ఎక్కువ శాతం కాలుష్య నివారణ ఉన్న ఈ బైక్స్ ను వాడితే మానవ మనుగడకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ బైక్స్ షోరూం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని షోరూమ్ డైరెక్టర్లను కొనియాడారు. అనంతరం నూతన ఈ బైక్ పై మాజీ ఎంపీపీ లుఉట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య కలిసి రైడ్ చేశారు.ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు నీలం అంజయ్య,మారుపాక అనీల్ కుమార్, చిట్టి ప్రదీప్ రెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం-పచ్ఛదనం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో స్వచ్ఛధనం-పచ్ఛదనం అనే కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సందర్భంగా శుక్రవారం గ్రామంలో ప్రత్యేక అధికారి రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చొప్పున మొక్కను నాటాలని చెట్లతో భవిష్యత్తు తరాలకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని కరోనా వంటి మహమ్మారి వచ్చిన సందర్భంలో ఆక్సిజన్ కొనవలసి వచ్చిందని భవిష్యత్ తరాలకు విరివిగా ఆక్సిజన్ దొరకాలంటే చెట్లను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, కార్యదర్శి మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కల్యాణి,గ్రామ పంచాయితి సిబ్బంది ,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి, యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్,సత్తు శ్రీనివాసరెడ్డి, తంగళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగం గౌడ్,పొన్నాల పరశురాం, మచ్చ శ్రీనివాస్,గుగ్గిళ్ళ భరత్, మిరాల శ్రీనివాస్,ఎండి హమీద్,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి వేణు,బోయిని చందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులపంచమి వేడుకలు

**సూర్య ఇల్లంతకుంట**

నాగుల పంచమి సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున గ్రామాల్లో పుట్టల వద్దకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామాల్లో ఉదయం నుండే ఆలయ ఆవరణల్లో,పలుగ్రామాల్లో శివారు లో వున్న పుట్టలవద్దకు వెళ్లి పూజల కోసం బారులు తీరారు.

# నిందితులకు శిక్ష పడడంలో కోర్టు కానిస్టేబులే కీలకం

## -భాదితులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత పోలీసులదే

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**



నిందితులకు శిక్ష పడడంలో కోర్టు కానిస్టేబుల్ పాత్ర కీలకమని, కోర్టు విధులు నిర్వహించే పోలీసులు నేరస్థులు శిక్షల నుండి తప్పించు కోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో సీపీ ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కానిస్టేబుల్ కోర్టు కేలండర్ తయారు చేసుకొని, నిందితులకు శిక్షలు పడేట్లు సాక్షులను మోటివేషన్ చేయాలని అన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరు పర్చాలని, పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయని వాస్తవ విషయాన్ని గమనించాలని సూచించారు. ఎన్.బి.డబ్లూ (నాన్ బేలబుల్ వారెంటులను) క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా చూడాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బంది శ్రమించాలని, ఇందుకోసం ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని చెప్పుకొచ్చారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు లో డిపాజిట్



చేయాలని, కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధంగా చూడాలని అన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత పోలీసులదే అనే విషయాన్ని మరిచిపోవద్దని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, ప్రతాప్, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తోపాటు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠ శాలలో టీ షర్ట్స్ పంపిణీ

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని ఏక్లాస్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బాలికలకు టీ షర్ట్స్ పంపిణీ కార్యక్రమం హెచ్ఎం జ్యోతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు గట్టు సుమతి జ్ఞాపకార్థం వారి కుమార్తెలు,కుమారులు టి షర్ట్స్ దాతలు గట్టు అనిల, గట్టు సునిల,గట్టు నిఖిల్ 150 మంది విద్యార్థులకు గాను ఉచిత టీషర్ట్స్ పంపిణీ చేసినారు. దాతలు మాట్లాడుతూ మా మాతృమూర్తి ఒక ఉపాధ్యాయురాలని,ఆమె ఏదైనా చేస్తే సహాయ సహకారాలు విద్యార్థులకు చేయాలని ఎప్పుడూ మాతో చెప్తూ ఉండేవారని,కనుక వారి ఆలోచనకు అనుగుణంగా వారి జ్ఞాపకార్థం మాకు చాతనయినంతలో ప్రతి సంవత్సరం కూడా విద్యార్థిని, విద్యార్థులకు ఏదో ఒక కార్యక్రమం చేస్తున్నామన్నారు. ముందుముందు కూడా మా తల్లి జ్ఞాపకార్థంగా చేస్తామన్నారు. విద్యార్థిని,విద్యార్థులు అందరు కూడా భక్తి శ్రద్ధలతో చదివి, మంచి భవిష్యత్తు గల విద్యార్థులుగా తయారు కావాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టీ షర్ట్స్ ఇప్పించుటకు సంధానకర్తగా వ్యవహరించినటువంటి డాక్టర్ రవి దొమ్మటి,ఎంఎన్ఓ హరిప్రసాద్,సామాజిక వేత్త కొండల మారుతి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనాల రవీందర్,పాఠశాల సిబ్బంది సుచిత్ర, శ్రీనివాస్, మంతెన రాజశేఖర్,మంజుల, జ్యోతి,ధనంజయ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాగదేవత అనుగ్రహంతో సిరి సంపదలు మీ సొంతం

**సూర్య 8ఇంక్లైన్ కాలనీ**



తెలుగు రాష్ట్రాల్లో శ్రావణమాస సందడి ప్రారంభం అవుతుంది ఈ శ్రావణ శుక్రవారం కోసం మహిళలంతా ఎప్పటినుంచో ఎదురు చూశారు. ఇవాళ శ్రావణ శుక్రవారం మాత్రమే కాదు నాగుల పంచమి కూడా అయితే ఎంతో ప్రత్యేకమైన ఈ రెండు రోజులు ఒకటే రోజున రావడంతో మహిళలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీస్సులు పొందారు. భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నాగ దేవతను ప్రార్థించారు.

## యువకులు ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**సూర్య, రాయికల్**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో యువకులే ప్రధాన పాత్ర పోషించారని కాంగ్రెస్ పట్టణ అధ్య క్షులు మ్యాకల రమేష్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద యువజన కాంగ్రెస్ 64 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల అధ్యక్షులు రవీందర్ రావు మాట్లాడుతూయువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,సమాజంలోని నిరుపేద ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమించాలనీ అన్నారు. బలహీన వర్గాలు,దళితులు, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం యువజన విభాగం ముందుండి పోరాటం చేయాలనీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు బత్తిని నాగరాజ్,ఇద్దం సుధీర్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎద్దండి దివాకర్,షాకీర్,కడకుంట్ల నరేష్,పొన్నం శ్రీకాంత్,రాకేష్ నాయక్,కిరణ్, సంతోష్,రాజీవ్, శివ,నాయకులు ఎద్దండి భూమారెడ్డి,బాపురపు నర్సయ్య,రాజేశ్వరరావు,బత్తిని భూమయ్య,మోబిన్,సాకిర్,రాజేష్,హరీష్ రావు,రామ్ రెడ్డి,అశోక్,జలపతి,సంజీవ్ రెడ్డి, రమేష్,ఇంతియాజ్,వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం జంక్షన్‌లో ఏర్పాటు చేయాలి

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో జాతీయ రహదారి వెంబడినూతనంగా జంక్షన్లో ఏర్పాటు చేయనున్న వివిధ నాయకుల విగ్రహాల లో భాగంగా జాతీయ రహదారి గాంధీ రోడ్ జంక్షన్ (కార్గిల్ చౌరస్తా)లో స్వతంత్ర ఉద్యమకారుడు, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాట వీరుడు,తెలంగాణ సాయుధ ఉద్యమ నాయకుడు,తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీవిగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ, అదే ప్రాంగణంలో ఓవైపున ఉన్న బాపూజీ విగ్రహాన్ని కూడలిలో ఏర్పాటు చేయడం వల్ల సముచిత గౌరవం ఇచ్చినట్టు అవుతుంది అని, ఆ కూడలిని కార్గిల్ బాపూజీ చౌరస్తా (చౌక్)గా నామకరణం చేయాలని కోరుతూ పద్మశాలి యువజన నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువత నాయకులు జక్కుల ప్రవీణ్ కుమార్, చింతకింది ప్రేమ్, రుద్ర విగ్నేష్ బండి సురేష్,కంఠం ఉదయ్ రుద్ర సురేష్, రాడం మహేందర్ గుద్దేటి రాజేందర్,చెన్న శ్రీనివాస్ కట్టుకం వినయ్,కంఠం శ్రీనివాస్ బండి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి ఆవరణలో వనమహెూత్సవం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 17వ వార్డు పెద్దమ్మ నగర్ లోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ఆధ్వర్యంలో వన మహెూత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి , మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హాజరైనారు. పెద్దమ్మ తల్లి గుడిలో చైర్ పర్సన్ కమిషనర్, కౌన్సిలర్లు పూజలు నిర్వహించారు. అనంతరం వారు పెద్దమ్మ తల్లి గుడి ఆవరణలో మొక్కలు నాటారు . ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలిపాక నరసయ్య , కౌన్సిలర్లు కొలిపాక సంధ్య చిరంజీవి, షాహిద సాబీర్ ఖాన,పాగాల సోనీ శ్రీకాంత్,రాజాం మహంత,మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్,జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్,అనిల్,సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి,పులిపాక రాజు వర్క్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్,రాముడు,వాణి, మున్సిపల్ సిబ్బంది మరియు ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక రాజేశం,మౌటం ఆశలు,వేల్పుల లక్ష్మీ నర్సయ్య,బొజ్జ రాజు, కాలువ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీను బాబు

**సూర్య మంథని**




మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన ఫ్రై డే, డ్రై డే, మహెూత్సవ ర్యాలీ, తమ్మ చెరువు కట్ట వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జి మల్లికార్జున్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబుపాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఫారెస్ట్ అధికారులు, మెప్మ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్లతో మంథని మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదగా తమ్మ చెరువు కట్ట వరకు వనమహెూత్సవ ర్యాలీని నిర్వహించి, తమ్మ చెరువు కట్ట పై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రి రమ మాట్లాడుతూ ప్రాణ కోటికి చెట్లు ఎంతగానో దోహద పడుతున్నాయని, చెట్లను రక్షించుకుంటూ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి భవిష్యత్ తరానికి మంచి పర్యావరణాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రములోమునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, పాలక వర్గ సభ్యులు విజయ లక్ష్మి - పాపా రావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర -గా శంకర్, కొట్టే పద్మ -రమేష్, చొప్పకట్ల హనుమంతు, మరియు విద్యార్థులు, ఫారెస్ట్ అధికారులు, మెప్మ సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం, రాయికల్ శివాలయం అల్లి పూర్ అంగడి రాజరాజేశ్వర ఆలయం,ఇటిక్యాల, రామాజీపేట శివాలయం,అలాగే వివిధ గ్రామాల్లోని నాగుల పుట్టల వద్ద భక్తి శ్రద్ధలతో మహిళలు నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు పెద్ద ఎత్తున శివ ఆలయాలకు తరలివెల్లి,పూలు,పాలు పండ్లను సమర్పించి పుట్టలలో పాలు పోసి, నాగులమ్మని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. అల్లిపూర్ అంగడి రాజరాజేశ్వరాలయంలో శివలింగంపై నాగుపాము ప్రత్యక్షం కావడంతో, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో పూలతో అలంకరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తపేట గ్రామానికి చెందిన గణవేని అశోక్ అనూష దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దానవేణి రాములు, ఆలయ ఈవో విక్రమ్,తాజా మాజీ ప్రజా ప్రతినిధుకు రాజేశం గౌడ్,రాజశేఖర్, మందుల శ్రీనివాస్, బెక్కం



తిరుపతి,ఆలయ కమిటీ సభ్యులు,అన్నదానం నిర్వాహకులు గణవేని అశోక్,అనూష,జాహ్నవి, తన్విన్, రాజవ్వ,రాములు,లావణ్య,భక్తులు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి...ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం-పచ్చధనం కార్యక్రమం, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గంలో డబల్ బెడ్ రూం ఇండ్ల వద్ద పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో తాగు,సాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయటం జరిగిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి హయాంలో అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి, గ్రామం లో హనుమాన్ ఆలయం అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు.మంత్రి కొండా సురేఖ



ని కలవడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.జగిత్యాల ప్రజల సహకారం తో ఎక్కడా లేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు.దేశం లో ఎక్కడా లేనివిధంగా ఒకే మొత్తం లో 31 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేస్తున్న సర్కార్ తెలంగాణ రాష్ట్ర సర్కార్ అని కొనియాడారు. జగిత్యాల పట్టణానికి అతి దగ్గరలో అంబారీపెట్ గ్రామంలో 2 కోట్లతో అర్బన్ పార్క్ ను ఫారెస్ట్ లో ఏర్పాటు చేయటం జరిగిందని, చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, స్పెషల్ ఆఫీసర్ డా.నరేష్,ఎంపిడిఓ రమా దేవి, ప్రధాన ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, ఎంపివో రవి బాబు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బోణగిరి నారాయణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, రాజిరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి,మల్లేశం, ఏఈ రాజమల్లయ్య, ఏడిఈ జవహర్ నాయక్, నాయకులు నారాయణ రెడ్డి,ప్రజలు ,రైతులు,తదితరులు , పాల్గొన్నారు.

# అల్వోర్స్ స్కూల్ లో క్యాప్టెన్స్ వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం

**సూర్య మల్యాల**

విద్యార్థులకు వారి విధుల పట్ల చక్కటి అవగాహన కల్పించడమే కాకుండా భాధ్యతలను నిర్వర్తించే విధానాలను తెలియపర్చాలని తద్వారా సమాజంలో అగ్రగామిగా ఉండవచ్చని అల్వోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. మల్యాల ఎక్స్ రోడ్ లో గల ఆల్వోర్ట్స్ ఎన్ ఎస్ వి పాఠశాల ప్రాంగణంలో అట్టహాసంగా వేడుకగా నిర్వహింపబడిన వివిధ విభాగాల క్యాప్టెన్స్, వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఈ మాట్లాడుతూ పాఠశాలలో ఇటీవల కాలంలో ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఎన్నికలు నిర్వహించడం వలన సంక్షేమం జరుగుతుందని ప్రజలకు కావల్సిన అవసరాలను సమకూర్చవచ్చునని అభిప్రాయపడ్డారు.విద్యార్థులకు ప్రాథమిక దశనుండే వివిధ భాధ్యతల పట్ల చక్కటి అవగా



హన కల్పించాలని విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికై ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం సైతం రెట్టింపైన ఉత్సాహంతో పాఠశాలలోని వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్లకు ఎన్నికలు, ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. పాఠశాలలోని తేజస్ సరస్ ధృవలక్ష్య విభాగాలకు బాలబాలికలకు వేరు వేరుగా ఎన్నికల పోటీలను నూతన ఉత్తేజాన్ని నింపడానికై, శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికై ప్రత్యేకంగా సామాజిక స్పృహను కల్పించడానికై ఎన్నికలను అట్టహాసంగా నిర్వహించడం జరిగినదని తెలిపారు.ప్రమాణస్వీకారోత్సవంలో భాగంగా విద్యార్థులచేత భాధ్యతలను పాఠశాలకు అనుగుణంగా తోటి విద్యార్థుల్లో సోధర భావం పెంపొందించే విధంగా స్నేహ పూర్వకమైన వాతావర్ణాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా విధులను నిర్వర్తిస్తామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. అంతకుముందు అరసల ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి పూజ చేసే కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**సూర్య మల్యాల**



యువజన కాంగ్రెస్ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు సందర్భంగా శుక్రవారం మల్యాల మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి వద్ద యువజన కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు మేక సాయి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మారుతి పట్టణ అధ్యక్షులు ఖడ్గం వినయ్ కుమార్ NSUI మండల అధ్యక్షులు కోరేపు వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి దారం ఆది రెడ్డి లక్ష్మణ్ చారి కటకం వినయ్ మ్యాక లక్ష్మణ్ ప్రకాష్ రెడ్డి వీరమల్లు గౌడ్ తాళ్ల హరినాథ్ శనిగరం తిరుపతి యువజన కాంగ్రెస్ నాయకులు నక్క అనిల్ రాజిరెడ్డి సుదర్శన్ దూడం రామాంజనేయులు నల్లపు మల్లేశం కమలాకర్ అరుణ్ శ్రీనివాస్ భూంరాజ్ చందు సురేష్ బాబు ఎర్రన్న రాజుతదితరులు పాల్గొన్నారు

## ఆలూరులో నల్ల పోచమ్మ ఆలయానికి భూమి పూజ

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి సురేందర్ రెడ్డి సుజాతల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నల్ల పోచమ్మ ఆలయానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.వేద పండితుల మంత్రం మధ్య భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భాస్కరరావు, రామ్ రెడ్డి, గ్రామ నాయకులు లక్ష్మీనారాయణ, సత్యం,రాజశేఖర్,మల్లారెడ్డి,సంజీవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య, రాయికల్6**



ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు గొప్ప వరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు.శుక్రవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన కామోజీ రాంకిషోర్,షేక్ గంగామియ్య కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బాధితులకు గ్రామపంచాయతీ వద్ద అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం సహాయనిధి ఆసరాగా నిలుస్తుందని,బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమ వెంకటేష్,సుందరగిరి గంగాధర్,మాద లక్ష్మీనారాయణ,దిండిగాల రామస్వామిగౌడ్,బొలిశెట్టి గంగారాం,సుందరగిరి మురళి,నీలి మహేందర్,మ్రి రాజరెడ్డి,దుంపల నర్సారెడ్డి నీలి నర్సయ్య,షేక్ షర్పోద్దీన్, షేక్ ఇస్మాయిల్,షేక్ బాబుమియా,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సింగరేణి 75 వ వన మహోత్సవం

**- అభినందించిన కలెక్టర్**



సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. 75వ వన మహోత్సవమును మొక్కలతో 75 వ నెంబరు తాయరు చేశారు. పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వన మహోత్సవంలో పాల్గొని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ ను అభినందించారు. **సూర్య సెంటినరీ కాలనీ**

## అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందస్తు వివాహ రజితోత్సవ వేడుకలు

**సూర్య ధర్మపురి:**



ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందస్తు వివాహ రజతోత్సవ వేడుకలు శక్రవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన హరిజన వాడ లో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ వివాహ రజతోత్సవ వేడుకల సందర్భంగా లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసారు. ముందస్తుగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కాంత కుమారి మాట్లాడుతూ 14 సంవత్సరాలు వనవాసం తర్వాత విజయ తీరాలకు చేరామన్నారు. విద్యార్థులు ఓటమిలకు కృంగి పోకుండా శ్రమని నమ్ముకొని లక్ష్యాన్ని చేరుకోవాలి అన్నారు. కష్టాలు తమ సామర్థ్యాన్ని బయటికి తీస్తాయి, అవమానాలు ఒకొక్క మెట్టు ఎక్కేలా చేస్తాయి, హేళనలు విజయానికి, పట్టుదల కసిని పెంచి దోహదపడతాయని అన్నారు. ఆగస్టు 10న తమ వివాహ రజతోత్సవ వార్షికోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి సంతోషాన్ని పాఠశాల విద్యార్థులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనక తార, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు బుగ్గరపు హరీష్, రొట్టె సరిత, గజ్జెల్లి సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణంలోని ఆయా దేవాలయాల్లో నాగుల పంచమి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు ఆయా ప్రాంతగాల్లోని పుట్టలో మహిళలు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు . కాగా పట్టణంలోని మహాదేవ స్వామి దేవాలయం, పెద్దమ్మ ఆలయాల్లో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై నాగులమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

## సింగరేణి డైరెక్టర్, జీఎం (సివిల్)కు వినతిపత్రం అందజేసిన సివిల్ కాంట్రాక్టర్స్

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్.వి.కే శ్రీనివాస్‌కు , జీఎం సివిల్ సూర్యనా రాయణ కు ఆర్జీ-1, ఆర్జీ-3 ఏరియాలకు సంబంధించిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ... కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ కు ఆర్జీ-1,3 కాంట్రాక్టర్స్ సంబంధిత అధికారులను కలిసి తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కాంట్రాక్ట్ కార్మికుడు డ్యూటీకి రాకపోతే ఆ పెనాల్టీని, కాంట్రాక్టర్ బిల్లు నుండి రికవరీ చేసే విధానం రద్దు చేయాలని కోరారు. సివిల్ వర్క్స్ సంబంధించిన ఎస్.ఆర్ 2021-22 రిలీజ్ చేసి ఇప్పటికీ మూడు సంవత్సరాలు అయ్యిందని సంవత్సరానికి ఒక్కసారి చొప్పున ఎస్.ఆర్ రిలీజ్ చేయగలరని వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు. పై సమస్యలపై సింగరేణి ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్ లు రాజలింగు, రాంరెడ్డి, రాజమొగిలి, కృష్ణ, నాడెం సమ్మయ్య, నాడెం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన ఏరియా సేఫ్టీ ఆఫీసర్

**సూర్య సెంటినరి కాలనీ**



సింగరేణి ఆర్జీ-2 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా ఎస్.సంతోష్ కుమార్ శుక్రవారం విధులలో చేరారు. ఆయన శ్రీరాంపూర్ డివిజన్ నుండి పదోన్నతిపై వచ్చాడు. జీఎం ఎల్.వి.సూర్య నారాయణను కల్సి విధులలో చేరారు.

## దుర్గాభవానీ అమ్మవారికి ప్రత్యేక పూజ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మండలం నగునూర్ లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న శ్రావణమాసోత్సవాలలో భాగంగా శ్రావణ తొలి శుక్రవారం అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ముత్తైదువలు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, భక్తులు పాల్గొన్నారు.

# కనికరం లేని కొడుకులకు,కోడళ్ళకు కౌన్సిలింగ్



**సూర్య జగిత్యాల**

కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు, కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చారు. శుక్రవారం సీనియర్ సిటీజేన్స్ జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు ఆ కొడుకులు,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కందుల శంకర్ ,సుగుణమ్మలను ఆమె పెద్ద కుమారుడు ,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల లో అద్దెకు ఉంటున్న తల్లిదండ్రులు చింతల రాజయ్య, భాగ్యమ్మలను జగిత్యాలలోనే వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారుల్లో పెద్ద కొడుకు ,కోడలు వేధింపులకు గురిచేస్తున్నారని ,పోషణ ,వైద్య ఖర్చులు ఇవ్వడం లేదని చిన్న కొడుకు మాత్రమే సంరక్షణ చూస్తున్నాడని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ కమిటీ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాశ్ రావు,పట్టణ ప్రతినిధులు పి.సతీశ్ రాజ్ , సింగం గంగాధర్,ఎం.డి.యాకూబ్, తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవోకు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం రాసిచ్చారని జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

## ఇందుర్తిలో నూతన గణేష్ మండపానికి భూమిపూజ

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం ఇందుర్తి అంగడి బజార్ యువసేన యూత్ ఆధ్వర్యంలో నూతన గణేష్ మండపాన్ని నిర్మించడానికి యువసేన యూత్ అధ్యక్షులు గాదె రఘునాథ్ రెడ్డి గౌరవాధ్యక్షులు కాంతల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గత 30 సంవత్సరాలు గా యువసేన ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వచ్చే నెల 7వ తేదీ నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి పండగను పురస్కరించుకొని నూతన గణేష్ మండపం పూర్తిచేసి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న గణేష్ మండపానికి దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అందే స్వామి, పంచాయతీ కార్యదర్శి ఈనుకొండ వెంకటరమణారెడ్డి, నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి, అందే చిన్నస్వామి, చింతపూల నరేందర్, డాక్టర్ రాజేందర్, సాంబమూర్తి, యూత్ సభ్యులు బంధేల శ్రీను పున్నం సంపత్, క%శీ%తాల తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, భరత్, శ్రీధర్, సంతోష్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగేల గోండుగూడెంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిక్రం బీంరావ్ మాట్లాడుతూ జల్ జంగల్ జమిన్ అనే నినాదంతో పోరాట యోధులైన కొమురం బీమ్, రాంజీ గోండు మన హక్కులు మనకు కావాలి అని పోరాటాలు చేసినారన్నారు. యువత వారిని స్ఫూర్తి గా తీసొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రపంచ ఆదివాసి ప్రజలపై అవగాహన కల్పించేందుకు, వాళ్ళ హక్కులను కాపాడేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటున్నం అని అన్నారు . ఈ కార్యక్రమానికి గ్రామ పటేల్ పెంద్రం జలపతి, అర్క బీము, పెంద్రం సీతారాం, బీర్పూర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పుర్క రామచందర్, ఆదివాసీ నాయకులు చిక్రం శ్రీనివాస్, తొడసం మానుకు, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ మండాటి సాగర్, గ్రామ కార్యదర్శి రవి, మాజీ ప్రజా ప్రతినిధులు లక్ష్మణ్ రావు, నరేందర్, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు.గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కొలనూర్ ప్యాక్స్ డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ రావు కుటుంబాన్ని శుక్రవారం వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు పరామర్శించారు. సత్యనారాయణరావు తల్లి వజ్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.వీరి వెంట ప్యాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య, సంకినేని రామ్మోహన్ రావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య, నాయకులు రాఘవరెడ్డి,సతీష్ గౌడ్,బొడ్డు చంద్రయ్య,సిద్ధం శెట్టి శ్రీనివాస్,పొన్నం పర్శరాములు,గోపాల్ రావు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలి

**సూర్య జమ్మికుంట**

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ సన్నాహక సమవేశం జమ్మికుంట లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈనెల 10వ తేది నుండి 15వ తేది వరకు రాష్ట్ర పార్టీ పలు కార్యక్రమాలను ఇవ్వడం జరిగిందని, వాటన్నింటిని కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ, స్వాతంత్ర ఉద్యమ కారుల చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా, స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విధంగా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని సంపత్ రావు సూచించారు. బిజెపి కార్యకర్తలు ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరేసే విధంగా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, మోత స్వామి, ఇటుకల స్వరూప, అప్ప మధు, రాజేష్ ఠాకూర్, కైలాష్ కోటి గణేష్,కొండ్లే నగేష్, రాకేష్ ఠాగూర్, బలుసుకురి రాజేష్, బురుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గరేపల్లి నిరూప రాణి, ఉడుగుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య జమ్మికుంట**

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు గాంధీ చౌరస్తా లో యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జాద్ మొహమ్మద్, జెండా ఆవిష్కరించారు అనంతరం ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వై థామస్ కేక్ కట్ చేసి స్వీట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని కోట్లాదిమంది యువకులు యూత్ కాంగ్రెస్ చేసినటువంటి ఉద్యమంలో పాల్గొని పెద్ద నాయకులుగా ఎదిగారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత పైన తీసుకున్నటువంటి నిర్ణయాలను అమలు పరచడంలో యూత్ కాంగ్రెస్ ముందు ఉంటుందని అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలో దిశా నిర్దేశం సూచించినటువంటి ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంఅని మాట ఇస్తే మాట తప్పని కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంట ుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లపల్లి వినోద్ , పార్లపల్లి నాగరాజు , రోమాల రాజ్ కుమార్, జపానియా , శ్యామ్ ,వోల్లాల రాజేష్ , గొడుగు మానస, గాలిబు నరేష్ , పంజాల అజయ్, ఫయాజ్ మహమ్మద్, సాగర్, సోహెల్ , అరుణ్ , దాసరపు రాకేష్ , రామకృష్ణ, వెంకటేష్, మోహ న్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, వడ్లూరి అరుణ్ , సల్లు బాబా, అంజి , పెద్ది శివ, సందీ ప్ రెడ్డి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

**- ఎస్సై బి రామ్మోహన్**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగేలగూడెం కాలనీకి చెందిన నవీన్ కొద్ది రోజుల క్రితం తన ఫోను పోగొట్టుకోగా ఎస్.ఐ.బి రామ్మోహన్ శుక్రవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫోను పోగొట్టుకున్న చోరీకి గురైన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సిఈ ఐఆర్ ద్వారా ఫోనును కనుగొని రికార్డు చేయడం జరుగుతుందని తెలిపారు. టేక్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఎస్సై అభినందించారు.

## చేప పిల్లలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**సూర్య, ఇల్లంతకుంట**



చేప పిల్లలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని మత్స్యకార సొసైటీ సభ్యులు కూనబోయిన రఘు ముదిరాజ్ అన్నారు. గత ప్రభుత్వం 2014 - 2015సంవత్సరంలో చేపల పిల్లల పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంభించి మత్స్య కార్మిక ఉపాధి అభివృద్ధి కోసం ఔన్నత్యాన్ని పెంపొందించి ముదిరాజు, బెస్త మత్స్య కార్మికుల ఉపాధిని నిలబెట్టడం కోసం దాదాపు 100 కోట్ల చేప పిల్లలను ఆగస్టు నెలలో జల వనరులలో వేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం చెరువులు కుంటలు వర్షాలతో నిండి ఉన్న చేప పిల్లల ఉత్పత్తి పంపిణీ చేయడానికి అవకాశం ఉన్న ప్రభుత్వం చొరవ చూపడం లేదని, ఇప్పటికైన మత్స్య కార్మికుల ఉపాధిని దృష్టిలో పెట్టుకోవాలని, రాజన్న సిరిసిల్ల పరిధిలో 440 చెరువుల గాను138 మత్స్యకార సొసైటీ సంఘాలున్నాయని,ఎగువమానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ జాలాశయాల తో పాటు అన్ని చెరువుల్లో చేప పిల్లలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## రేపాక గ్రామపంచాయతీ కి వైకుంఠ రథం విరాళం.

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని రేపాక గ్రామపంచాయతీ కి అదే గ్రామానికి చెందిన పుల్లూరి లక్ష్మి -వెంకయ్య, గుండ్రెడ్డి రాజవ్వ -మీనారెడ్డిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వైకుంఠ రథాన్ని విరాళం ఇవ్వగా మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా విరాళ పత్రాన్ని గ్రామ ప్రత్యేకాధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శి లకు అందజేశారు. శుక్రవారం గ్రామపంచాయితీ ఆవరణలో వైకుంఠ రథాన్ని ఇచ్చేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి దాతల కుటుంబాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి, నాయకులు, విరాళ దాతలు భరత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటి చైర్మెన్ శివసేన రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశానుసారం జువ్వాడి కృష్ణా రావు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులందరూ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార ్యక్రమంలో కోరుట్ల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యన ారాయణ,కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పన్నాల అంజి ె ఒడ్డి,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రిజ్వాన్,ఆడెపు మధు, మేకల నరస య్య,నజ్జు, దండవేణి వెంకట్, చెదలు సత్యనారాయణ, సదుల వెంకట స్వామి, పోలెపు రాజేష్,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం

**సూర్య కోరుట్ల టౌన్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి నిర్వహించారు.అన్ని ప్రభుత్వ సంస్థలలో పరిసరాలను శుభ్రం చేయడం, శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు ఇవ్వడం, ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. వన మహోత్సవంలో భాగంగా డివైడర్ మధ్యలో ఐలాపూర్ రోడ్డులో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, టిపిఓ ప్రవీణ్, ఏఈలు అరుణ్ కుమార్,తిరుపతి,లక్ష్మి, టీపీఎస్ రమ్య,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది,ఆర్పీలు మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జస్టిస్ కుమారయ్య కళాశాలలో క్రీడా పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

77 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జస్టిస్ కుమారయ్య లా కళాశాల యందు ఆటల పోటీలు అనగా చదరంగం, క్యారమ్స్, పాటలు, నృత్య పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండంట్ డా.జలజ ప్రారంభించారు. ఈ పోటీలలో అధ్యాపక బృందం సత్యయ్య,వీర సుందర్, భార్గవ్, నాగ మల్లేశ్వరి, అధ్యాపకేతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.ఈ పోటీలను నిర్వహించడానికి సమన్వయ కర్తలుగా లా విద్యార్థులయినటువంటి రత్న ప్రవీణ్ రెడ్డి, రోహన్ రెడ్డి,రాజేష్ శర్మ, రాజేందర్, చీదుర మహేష్, స్పందన,అనికేత్ ఆ. నిరోషా లు వ్యవహరించి ఈ పోటీలను విజయవంతం చేయడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డా.జలజ మాట్లాడుతూ ఈ క్రీడలు



విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని పెంపొ%శీ%దిస్తాయని, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని, విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీస్తాయని విద్యార్థులలో పోటీ తత్వం పెంపొందుతుందని తెలపడం జరిగింది.ఈ పోటీలలో విద్యార్థులందరూ స్నేహభావంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.ఈ పోటీలలో క్యారమ్స్ డబుల్స్ విద్యార్థిని విభాగంలో ప్రథమ బహుమతి అభినయ, ఇన్ హరిత,ద్వితీయ బహుమతి ప్రీతి, రూన్నీ... క్యారమ్స్ డబుల్స్ విద్యార్థి విభాగంలో ప్రథమ బహుమతి మహేష్, సురేందర్ ...ద్వితీయ బహుమతి సంపత్ కుమార్, ఉదయ్ కిరణ్ ...తృతీయ బహుమతి విజేందర్, ఆదిత్య ...చెస్ విద్యార్థిని విభాగంలో ప్రథమ బహుమతి శరణ్య, ద్వితీయ బహుమతి మౌనిక, తృతీయ బహుమతి ప్రీతి ...విద్యార్థి విభాగంలో ప్రథమ బహుమతి విష్ణు,ద్వితీయ బహుమతి ప్రభాస్ ...తృతీయ బహుమతి జమీల్ ,పాటల పోటీల విభాగంలో ప్రథమ బహుమతి స్వాతి శ్రీ,ద్వితీయ బహుమతి సుకృతి మేఘమాల,తృతీయ బహుమతి విద్యాసాగర్... నృత్య విభాగంలో ప్రథమ బహుమతి ధర్మారెడ్డి, ద్వితీయ బహుమతి శ్రీలేఖ గెలుపొందారు.



# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నాగుల పంచమి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో శ్రావణ మాసం శుక్రవారం నాగుల పంచమి సందర్భంగా మహిళలు ఉదయం నుండే పుట్టలో పాలు పోసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవత కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు .తమ పిల్ల జెల్ల చల్లగా ఉండాలని నాగ దేవతను వేడుకున్నారు .ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ శుక్రవారం నాగుల పంచమి కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ మాసంలో వచ్చే నాగుల పంచమి చాలా విశిష్టమైనదని అర్చకులు తెలుపుతున్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**



యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ 1968 లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కు అనుబంధంగా ఆవిర్భవించిందని కాంగ్రెస్ పార్టీకి యువత వెన్నెముకగా యూత్ కాంగ్రెస్ ద్వారా ఎల్లప్పుడూ ఉంటారని అన్నారు.నాకు కూడా యూత్ కాంగ్రెస్ ద్వారానే గుర్తింపు వచ్చిందని యూత్ కాంగ్రెస్ లో దశాబ్ద కాలంపాటు వివిధ హోదాలలో పని చేశానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగర కాంగ్రెస్ ఆవరణలో చెట్టు నాటారు.ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సందీప్ ,జాఫర్, కృపా సాగర్,శరణ్య గౌడ్,పూర్ణ చందర్,నజీర్,సుమంత్ షబానా మహమ్మద్, జీడి రమేష్,కీర్తి కుమార్,మీరాజ్, షేహెన్షా,అష్రఫ్,మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలతో పిచ్చి మొక్కల తొలగింపు

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని గిరిజన బాలికల మిని గురుకుల పాఠశాలలో విద్యార్థులు పిచ్చి మొక్కలు తొలగించడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. దీనిపై ఉపాధ్యాయులను వివరణ కోరగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఒక్కటైన గురుకుల పాఠశాలలో గ్రామపంచాయతి వారు పారిశుధ్య పనులు చేపట్టలేరు కనుకనే మాతో పాటు పిల్లలతో పిచ్చిమొక్కలు తొలగిస్తున్నామని మాకు క్లీన్ అండ్ గ్రీన్ షెడ్యూల్ ప్రకారమే పిల్లలతో పని చేయిస్తున్నామని సమాదనం చెప్పుకొచ్చారు. పాఠశాల మెయిన్ రోడ్డుకి దగ్గర వుండటంతో పిల్లలతో పనులు చేయించడం ప్రజలు ఇట్టే గమనించారు. వాస్తవానికి ఇలాంటి షెడ్యూల్ వుందా.. లేదా ఉపాధ్యాయులే విద్యార్థులతో కలిసి పాఠశాలను పరిశుభ్రం చేయిస్తున్నారా తెలియాల్సి వుంది.

## ఈ నెల 15న మహా చండీయాగం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 18 వరకు తలపెట్టిన శ్రీ చండీ మహాయాగం కార్యక్రమానికి వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఆహ్వానిస్తూ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ,పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి పూర్ణచం దర్, మహిళా అధ్యక్షురాలు కామిని వనిత,పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుజ్జె తార,పీసీసీ కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్, బిజెపి నాయకులు అన్నల్దాస్ వేణు,సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం,ఉపాధ్యక్షులు డాక్టర్ గాజుల బాలయ్య తదితరులు ఆహ్వాన పత్రికను అందించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**సూర్య కమాన్‌పూర్**



కమాన్‌పూర్ పట్టణంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పలు ఆలయాలలో ఉన్న నాగ దేవతలను మహిళలు పసుపు కుంకుమ పాలు పూలు పళ్ళు సమర్పించి పూజలు జరిపారు. ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శనం కల్పించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని బాలిక మృతి

**సూర్య శంకరపట్నం**



కేశవపట్నంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని బాలిక మృతి చెందిన సంఘటన కరీంనగర్ , టూ వరంగల్ రహదారిపై కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎదురుగా శుక్రవారం నాడు చోటు చేసుకుంది. కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.

## సిరిసిల్లలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శివనగర్ శివాలయంలో,సాయిబాబా దేవాలయం, మదేశ్వర దేవాలయం,అంబ భవాని దేవాలయం, హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాముల పుట్టల వద్ద మహిళలు భారీగా తరలివచ్చి పాలు పోశారు.నాగుల పంచమి రోజు పాములకు పూజ నిర్వహిస్తే సకల పాపాలు నిర్మూలన అవుతాయని భక్తుల నమ్మకం. తెల్లవారుజామున మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయాలకు తరలివచ్చి పుట్టల వద్ద పుట్టలో పాలు పోసి అనంతరం శివాలయాలను సందర్శించి శివునికి ప్రత్యేక పూజలు చేపట్టారు. సిరిసిల్ల పట్టణ వ్యాప్తంగా పలు దేవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

## మృతురాలి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన "సందనాల చిలకమ్మ" కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట సంజీవ్, ఉడుతల రాము, కార్తిక్, మహేష్, రాంబాబు, సంతోష్ తదితరులు ఉన్నారు.

## నడుం బిగించిన యువత-రాత్రి వేళల్లో గస్తి

**- తరచూ దొంగతనాలు- మేమున్నామంటూ యువకుల భరోసా**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలో వరుస దొంగతనాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. వరుస దొంగతనాల దృశ్య మాజీ ఎంపీటీసీ సభ్యుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ రాత్రివేళల్లో యువకులతో కలిసి ప్రజలకు మేమున్న అంటూ భరోసా కల్పించారు. గురువారం రాత్రి ఎవరు భయాందోళనకు గురి కావద్దని సీతారాం బజార్ కాలనీ ఎల్లమ్మ దేవాలయం సుభాష్ నగర్ కుమ్మరి వీధి హనుమాన్ నగర్ ఉస్మాన్ పుర రెడ్డి వాడ పోలీస్ స్టేషన్ రోడ్ అంబేద్కర్ చౌరస్తా వరకు రాత్రి వేళల్లో తిరుగుతూ గస్తీ నిర్వహించారు. రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించిన యువకులను పలువురు అభినందించారు.

## జిల్లా మహిళా మోర్చా ఇంచార్జ్ గా సోమారపు లావణ్య

**-ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేద్దాం**

**సూర్య-గోదావరిఖని:**

బిజెపి అనుబంధం మహిళా మోర్చా మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ గా ఆ పార్టీ రామగుండం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకురాలు సోమారపు లావణ్యను నియమిస్తూ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆశీస్సులతో తనకు వచ్చిన ఇట్టి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని పెద్దపల్లి జిల్లాలోనే కాకుండా మంచిర్యాల జిల్లాలో కూడా బిజెపి పార్టీకి మహిళలు పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చే విధంగా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో తనకు ఇచ్చినటువంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతోపాటు బిజెపి పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని చెప్పారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశం పట్ల మనకున్న గౌరవాన్ని చాటాలని కోరారు. ఆగస్టు 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతీ ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి, స్వరాజ్యం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలను మన భావి తరాలకు అందించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఉప్పు సురేష్ (32) కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చెందినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఉప్పు సురేష్ కుటుంబ కొంతకాలంగా కలహాలు నెలకొవడంతో మనస్తాపం చెంది తన స్కూటీ పైన ఇంటి నుండి గురువారం వెళ్లి తన స్నేహితులకు వాట్సాప్ ద్వారా చనిపోతున్నానని తెలియజేయడంతో అతని కుటుంబ సభ్యులు స్నేహితులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. దానితో నరేష్ భార్య ఉప్పు భూలక్ష్మి ఫిర్యాదుతో మిస్సింగ్ కేస్ నమోదు చేసి కేసు విచారణలో భాగంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ పోలీస్ సిబ్బంది తోపాటు యువకుల సహకారంతో బుగ్గ రాజరాజేశ్వర స్వామి గుడి దగ్గర గొల్లపులొది అటవీ ప్రాంతంలో వెతకగా గుట్ట ప్రాంతంలో సురేష్ మృతదేహం లభ్యవైందని తెలిపారు. సురేష్ అప్పటికే చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడని, పంచనామా నిర్వహించి మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ లో పోస్ట్ మార్టం నిర్వహించడం జరిగిందని, మృతుడికి భార్య ఒక కూతురు దుర్భాగాని ఉన్నారు. సురేష్ ముత్తె కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన మండల అధికారులను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల నూతన తాసిల్దార్, బత్తుల భాస్కర్,ఎంపీడీవో, గోల్కొండ కృష్ణ ప్రసాద్ లను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కనుకుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆదెపు నరసయ్య, మండల అధికార ప్రతినిధి కోడూరి మల్లేష్,ఎం ఎస్ సి మండల అధ్యక్షులు కలకోట సమ్మయ్య, జయసుధ, రమ్య, సుమలత, ప్రధాన కార్యదర్శి యమునూరు నాగరాజు, మండల అధ్యక్షులు చల్లూరి రాజేందర్ ఆదెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం పేరిట సర్కారు సొమ్ము స్వాహా?

## - కొండాపూర్ గ్రామస్తుల ఫిర్యాదుతో బయట పడ్డ అక్రమం

## -సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్

**సూర్య కోనరావుపేట**

ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములు కొల్పోయే భూ నిర్వాసితులకు పరిహారం పొందేందుకు అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ, కొర్రీలు పెట్టె అధికారులు ఏకంగా సర్కారు భూమికే సర్కారు సొమ్మును మంజూరు చేశారు. అవినీతి అధికారులు ఓ వ్యక్తితో చేతులు కలిపి, లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో భాగంగా కాల్వ పనుల్లో సొంత భూమిపోయిందనీ, ప్రభుత్వాన్ని నమ్మించి రూ. లక్షల్లో పరిహారం డబ్బులను ముట్టుజెప్పారు. ఈ సంఘటన కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో ఆసైన్డ్ భూమి 116 సర్వేనెంబర్లో 150 ఎకరాల భూమి ఉంది. ఇప్పటికే 99 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే కోనరావుపేట గ్రామానికి చెందిన పని మల్లయ్య అనే వ్యక్తి కొండాపూర్ శివారులో గల 116 సర్వెనెంబర్లో 1.15 ఎకరాల భూమిని ఇతరుల వద్ద కొనుగోలు చేసుకోని కబ్జాలో ఉన్నాడు. అయితే గత ప్రభుత్వ హాయంలో ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం 9వ ప్యాకేజీలో భాగంగా మల్కపేట గ్రామంలో 3 టీఎంసీ నీటి సామర్ధ్యంతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి, పనులు పూర్తి చేసింది. అయితే గతంలో మండలానికి ముఖ్య జలవనరైనా నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు మల్కపేట రిజర్వాయర్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి నింపి, ఆయకట్టు రైతులకు సాగు నీరందించేందుకు ప్రభుత్వం పనులు చేపట్టింది. అందులో భాగంగా మల్కపేట ప్రాజెక్ట్ ఎడమ కాల్వను,కొండాపూర్ శివారు లో గల ఆసైన్డ్ భూమి సర్వేనెంబర్ 116లో నుంచి 30 గుంటల భూమిని కాల్వ నిర్మాణం కోసం భూసేకరణ చేశారు. దీంతో ఇదే సర్వే నెంబర్లో కబ్జా ఉన్న పని మల్లయ్య కాల్వకు పోతున్న భూమి తనదేనని అధికారులకు చెప్పి, ప్రభుత్వం అందించే పరిహారం అక్రమంగా పొందారని స్థానిక రైతులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్రమ బాగోతం బయట పడింది. అంతేకాకుండా తన భూమిని కాకుండా కొండాపూర్ రైతులు పండించిన పంటను ఆరబెట్టెందకు కొనుగోలు కేంద్రం కోసం ఏర్పాటు చేసుకున్న భూమిని సైతం తానుకబ్జా చేసుకున్నాడు. దీంతో రైతులు పండించిన పంటను రోడ్ల పై ఆరబెట్టె పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా మల్లయ్య అక్రమంగా కబ్జా చేసుకున్న భూమిని మాకు ఇప్పించాలని కొండాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.



## మరణించిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది..

### - కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

**సూర్య మెట్‌పల్లి:-**



మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై మరణించిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. పాఠశాలలో జరిగిన సంఘటన పై విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర వెంకటేశం కు వివరించినట్లు తెలిపారు. దీనిపై ప్రిన్సిపాల్ సెక్రటరీ స్పందించి మరణించిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చినట్లు జువ్వాడి ఫోన్ లో సూర్య దిన పత్రిక విలేకరికి తెలిపారు.పది రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు మరణించిన పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా ఉండడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజామాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థులు త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య మెట్‌పల్లి:-**

యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆద్వర్యంలో యువజన కాంగ్రెస్ జెండాను పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపించేశారు. ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి, కాస సంజీవ్,విజయ్ పటేల్, పుల్లూరి వెంకటేష్, భూమేష్,శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రంలో శుక్రవారం భక్తులు నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కేశవపట్నం ఆయా ఏరియాల్లో పాము పుట్టల వద్ద మహిళలు పూలు పండ్లతో ప్రత్యేక పూజలు చేశారు.పుట్టలో పాలు పోసి నైవేద్యంగా సమర్పించారు. ఉపవాస దీక్షలు ఆచరించిన మహిళలు పాము పుట్ట వద్ద తమ మొక్కులను చెల్లించుకున్నారు. అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను వేడుకున్నారు. జై వెంకటలక్ష్మి, పల్లె స్వరూప, గుర్రం కళావతి ,రాధా, శారద, మహేశ్వరి, జ్యోతి ,వాణి, విజయ,లలిత, భక్తురాలు పాల్గొన్నారు.

## పాఠశాల స్థితిగతులపై జిల్లా అధికారుల అధ్యయనం.

**సూర్య, రాయికల్**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో గత మూడు రోజుల నుండి ఎస్సీఈఆర్టీ విద్యాప్రవేశ్ సర్వే కార్యక్రమము జిల్లా అధికారులు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేష్ ఆధ్వర్యంలో ఆలూరు పాఠశాలను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ గుర్రం సత్యనారాయణ గౌడ్,సిహెచ్. హేమలత ,కే .వినోద్ లు పాఠశాలను సందర్శించి ఒకటవ తరగతి విద్యార్థులకు విద్యాప్రవేశ్ అమలు స్థితిని అంచనా వేయడం,పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు,పిల్లల ప్రగతి,ఉపాధ్యాయుల బోధన, తరగతి గది పరిశీలన,పలు అంశాలపై ఒకటవ తరగతి తల్లిదండ్రులతో చర్చించారు. అలాగే మధ్యాహ్న భోజన అమలు తీరు,పాఠశాల అసెంబ్లీ వంటి అంశాలను పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్,ఉపాధ్యాయులు కే.సాయికృష్ణ, పి.సునీత ,ఆర్.శృతి,బి .కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ కు సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ని శుక్రవారం ఓసీపీ-2 లో ఘనంగా సన్మానించారు. ఆర్జీ-3 ఏరియా నుండి ఆర్జీ-1 ఏరియాకు ఆయన బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఓసీపీ-2లో అధికారులు, వైజర్లు, అన్ని సంఘాల యూనియన్ నాయకులు, కార్మికులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## లధ్నాపూర్ పునరావాస ఇండ్ల ను సందర్శించిన జిల్లా కలెక్టరు

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి పన్నూరు గ్రామ పంచాయితి లోని లధ్నాపూర్ పునరావాస గృహాలను శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు. మౌలిక వసతుల గురించి గ్రామస్తులు కలిసి జిల్లా కలెక్టర్ ను పునరావస ప్లా ట్లలో నివాసం ఉంటున్న వారు డ్రైనేజీ వ్యవస్థ లేక పలుఇబ్బందులు ఎదురుకొంటూన్నామని తెలిపారు. సెంటినరీ కాలనీ నుండి వచ్చే వర్షపు వరద నీరు అంతా గ్రామం లోకి వచ్చే అవకాశం ఉన్నందున, కాలువ నిర్మాణం చేసి నీటిని మరలించాలని రామగిరి మండల కాంగ్రెసు పార్టీ ప్రచారకమిటీ చైర్మన్, పన్నూరు గ్రామ మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్ కోరారు.



## నాగేపల్లి లో సింగరేణి సోలార్ లైట్లు బిగింపు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ లైట్లును శుక్రవారం రోజున యజమాన్యం బిగించింది ఓసిపి- 1 2021 ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా నాగేపల్లి సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ అభ్యర్ధన మేరకు రెమిడేషన్ ప్లాన్ క్రింద ఆర్జి-3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు ఓసిపి -1 ప్రాజెక్టు ఆఫీసర్ రెమిడేషన్ ప్లాన్ చైర్మన్ నలజాల రాధా కృష్ణ సోలార్ లైట్లును మంజూరుచేశారు. ఈ పనులను ఎన్విరోల్మెంట్ ఆఫీసర్ కొలగూర కిషన్ పర్యవేక్షిస్తున్నారు గ్రామంలో వివిధ దేవాలయాలు పీరీల మసీదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, క్రీడా ప్రాంగణం, నర్సరీ,ఎస్సీ కాలనీ, ఏ బ్లాక్, ముదిరాజ్ కాలనీ ,స్మశాన వాటిక వద్ద వాటిని బిగించారు. సింగరేణి యాజమాన్యానికి ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో సింగరేణి ఏజమాన్యం మరింత అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## అంగన వాడి సెంటర్లలో శుక్రవారం సభ

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో గల అంగన వాడి సెంటర్లలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగింది. అందులో బాగంగా. అధిక సంఖ్యలో తల్లులు గర్భిణీ స్త్రీలు, వి.ఓ. అధ్యక్షరాలు,కార్యదర్శి, పిల్లల తల్లిదండ్రులు హాజరుఅయినారు. అందులో బాగంగా అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తల్లుల సమస్యల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేద్దాం

## - దేశ ఐక్యతను చాటి చెబుదాం - బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హర్ ఘర్ తిరంగ్ సన్నాహక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఇల్లందకుంట మండల సంస్థాగత ఇన్చార్జి బింగి కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా ఈనెల 11 నుండి 14 వరకు తిరంగా యాత్ర చేపట్టాలన్నారు. 13 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆగస్టు 10 నుండి 11వరకు మండల కేంద్రంలోనీ



మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం జరపాలని, అందులో భాగంగా సమ్మేళనాలు సదస్సులు నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలన్నారు. 15వ తేదీన ప్రతి బూత్ లో జాతీయ జెండా ఎగరవేసి మండల కేంద్రంలో జరిగే జెండా ఎగరవేసే కార్యక్రమానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమాలన్నీ ఎవరికి వారు సోషల్ మీడియా,సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సంస్థాగత ఇంచార్జీ బింగి కరుణాకర్, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, ఎండి షఫీ ఖాన్, గురుగుంట్ల సాంబయ్య, కందాల రాజేందర్, మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, జంగం సమ్మయ్య, ఉప్పు దుర్గయ్య, మురారి శంకర్, ఇంగ్లె రమేష్, మద్దూరి మల్లేశం,మర్రి చుక్కాల్ రెడ్డి,చిట్ల తిరుపతి, చంద్రమౌళి, ఒద్దారపు ప్రవీణ్, రామ్ శివ, దుర్గయ్య, మహేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బారి నుండి ప్రజలను రక్షించండి

### - సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ చిన్నపిల్లల్ని ,బాటసారులను బైకుల మీద వెళు తున్న వారిని గాయపరుస్తూ భయానక పరిస్థితులు సృష్టిస్తున్నాయని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆవేదన వ్యక్తం చేశారు.గత 3 రోజుల క్రితం విద్యానగర్ లో ఆరుబయట ఆడుకుంటున్న హరి నందన్ అనే సంవత్సరం వయసున్న అబ్బాయిని తీవ్రంగా గాయపరిచాయని, తండ్రి వినోద్, తల్లి పద్మ అక్కడ లేకుంటే అబ్బాయి చనిపోయేవాడని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర గాయాలైన అబ్బాయిని గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారని ఈ విషయాన్ని ఎక్కడ బయట పెట్టక పోవడం హాస్యాస్పదం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా సరైన సమయానికి డ్రెస్సింగ్ చేయడం లేదని, సరైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి తల్లిదండ్రులు సిపిఎం బృందానికి తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఎం నగర కమిటీ సభ్యులు పున్నం రవి,పుల్లెల మల్లయ్య, నాయకులు డబిల్కర్ శ్రీకాంత్, నాగరాజ్ తదితరులు ఉన్నారు.

## నియామకాలు-సన్మానాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లాఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా జిడిగె సాయికృష్ణని ,సాంస్కృతిక సమన్వయకర్తగా గోగుల ప్రసాద్ ని నియమకం చేస్తు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్నా కృష్ణ,ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం,కోశాధికారి పడకంటి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేసారు.వీరి నియమాకాన్ని హర్షిస్తూ వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేశ్ , ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్ , కోశాధికారి ముస్త్యాల రమేష్ , భక్తి సాంస్కృతిక సమన్వయకర్త నలుమాచు చంద్రశేఖర్ , డైరెక్టర్లు రామిడి శ్రీధర్ పల్లెర్ల శ్రీనివాస్, పల్లెర్ల వేణు మాధవ్, తాటిపెల్లి సుభాష్ ,తౌడుపునూరి హరిప్రసాద్, ఎల్గూరి రవి తదితరులు ఘనంగా సన్మానించారు.

## రైతులకు అవగాహన సదస్సు

**సూర్య చిగురు మామిడి.**



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని రైతు వేదిక క్లస్టర్లో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల ద్వారా రైతులు ఎలాంటి పంటలు వేయాలి, ఎటువంటి పంటల ద్వారా అధిక ఆదాయం వస్తుంది అనే తదితర అంశాల గురించి రైతులకు అధికారుల చేత అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మాజీ జెడ్పిటిసి జెడ్పి ఫ్లోర్ లీడర్ గీ కురు రవీందర్, చేరుమామిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు చిట్టి మల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలి

### - అను మల్ల చంద్రమౌళి మాజీ ఉపసర్పంచ్

**సూర్య ,కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ , సామాజిక సేవకులు , బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డు మంజూరు చేస్తామని ప్రకటన చేసిందని కానీ పూర్తిస్థాయిలో ప్రక్రియను ప్రారంభించలేదని త్వరగా రేషన్ కార్డుల ప్రక్రియను అమలు చేసి అన్ని రకాలుగా ఉపయోగపడేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

### - డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి

**సూర్య, ఇల్లందకుంట**



డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2024-2025 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇల్లందకుంట మండలంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ పీఆర్సీ గడువు ఇప్పటికే తీరిపోయింది కాబట్టి ప్రభుత్వం వెంటనే కమిటీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని , పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగే విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించడం తీవ్ర నిరాశకు గురి చేసిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్ల జీతాలు రెండు మూడు నెలలకోసారి ఇస్తున్నారని దీనివల్ల మోడల్ స్కూల్ టీచర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రభుత్వం వెంటనే 010 పద్దు కింద జీతాలు కేటాయించి నెల నెలా జీతాలు ఒకటో తారీఖున ఇవ్వాలని కోరారు. అలాగే మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పుల రత్నం, ఇల్లందకుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణు , సంపత్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ లో అమెరికన్ ఇండియా ఫౌండేషన్, అమెజాన్ సంయుక్తంగా డిజిటల్ ఈక్వలైజర్ కార్యక్రమంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు డిజిటల్ సాంకేతిక విషయంలో కోడింగ్, డీకోడింగ్ విషయంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ. అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు, అమెరికా ఇండియన్ ఫౌండేషన్ ప్రతినిధులు మమ్మద్ ఉమర్, షేక్ వసీం, మహమ్మద్ హబీబ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ డివిజన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేసిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఓబీసీ మహా ధర్నా లో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ఓబీసీ మహా ధర్నా లో కరీంనగర్ నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ లు పాల్గొన్నారు. శుక్రవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమం లో జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బీసీ కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.బీసీ జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని విన్నవించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా బిల్లు లో బీసీ మహిళా వాటా స్పష్టంగా చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలో జంతువుల లెక్కలు తేల్చాలని కేంద్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని కానీ ఎన్నో సంవత్సరాలుగా బీసీల జనగణన చేపట్టాలని డిమాండ ను పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు పలు ఆలయాలలో ఉన్న నాగ దేవతలను మహిళలు భక్తిశ్రద్ధలతో పూజించారు పట్టణంలోని శివాలయంలో ఉన్న నాగదేవతకు మహిళలు పసుపు కుంకుమ పాలు పూలు పళ్ళు సమర్పించి పూజలు జరిపారు ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ నిర్వాహకులు క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శనం కల్పించారు

## నూతన తహసీల్దార్ కు రేషన్ డీలర్ల శుభాకాంక్షలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల్ రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన తహసీల్దార్ నవీన్ కుమార్ ను డీలర్లు షాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారంలో కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యుటీ తహసీల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ నాగరాజు,ఆర్ ఐ 2 త్రిపాల్సింగ్,డీలర్స్ పెసిడెంట్ చీపెల్లి గంగయ్య, మహేశని మాల్లేష్,మ్యాకల రాము, పోలె గట్టయ్య,కొక్కుల రామ్మోహన్, విజయ్, చిలుక బాలయ్య,సుజాత, శ్రీరాములన్న,శ్రీనివాస్. పాల్గొన్నారు.

## నూతన కమిటీ నియామకం

**సూర్య, వీణవంక**



యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ రాష్ట్ర కన్వీనర్ ఆదేశాల మేరకు వీణవంక మండల గౌరవ అధ్యక్షులుగా ముదిగంటి రఘునాథ రెడ్డి, కన్వీనర్ గా గూటం సమ్మిరెడ్డి, కో కన్వీనర్ గా అడిగొప్పుల వెంకన్న, కోశాధి కారిగా వీణవంక తిరుపతి, సలహాదారులు గా నాంపల్లి రాములు, పిటవేణి సంపత్, ప్రచార కార్యదర్శిగా దాడ అనిల్ ను నియమిస్తూ నియామక పత్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు గూడూరి స్వామి రెడ్డి (లోక్ సత్తా) ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రావుల రాజేశం, కంకణాల జనార్ధన్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, మౌటం సమ్మిరెడ్డి, చింతల కోమల్ రెడ్డి, హరీష్ రెడ్డి, పెద్ది సంపత్, శీలం నరసింహారెడ్డి, చిన్నాల ఐలయ్య, తిరుపతి పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ లో స్వచ్ఛదనం - పచ్చదనం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా హుజురాబాద్ మండలం రాజపల్లి సబ్ స్టేషన్ లో శుక్రవారం హుజురాబాద్ ఏడి ఈపి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటే విధిగా సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ ఏఈ రవీందర్, పంచాయతీ సెక్రెటరీ కృపారాణి, స్థానిక విద్యుత్ ఉద్యోగులు సమ్మయ్య లైన్ ఇన్స్పెక్టర్, రత్నం లైన్ మెన్, మోతే శ్రీనివాస్ లైన్ మెన్, గంగాధర్ ఏఎల్ఎం, పరమేష్ ఏఎల్ఎం, వెంకటేశ్వర్లు జేఎల్ఎం, కారోబార్ తిరుపతి, ఆశ వర్కర్స్, అంగన్ వాడి సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సీమంతం, అక్షరాభ్యాస, అన్నప్రాసన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని జవహర్ నగర్ లో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) వారి ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళా సాధికారత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జవహర్ నగర్ సెక్టర్ సూపర్వైజర్ శిరీన్ తల్లి పాల గొప్పతనం గూర్చి వివరించారు. అనంతరం మంథని ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిడిపిఒ పుష్పలత మాట్లాడుతూ పిల్లలకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏలాంటి పానీయలు ఇవ్వరాదని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం తో పాటు తల్లి పాలు రెండు ఏండ్ల వరకు పట్టించాలని చెప్పారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ మాట్లాడుతూ మహిళలలో వస్తున్న రకరకాల వ్యాధుల గురించి, రుతుక్రమము, మెన్స్ట్రువల్ కప్ ఉపయోగం, వినియోగం, కౌమార దశ యువతులకు, క్లాత్ ప్యాడ్ ప్రాముఖ్యత గురించి, వ్యక్తి గత పరి శుభ్రత గూర్చి వివరించారు. అనంతరం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ తల్లి పాల గొప్పతనం గురించి వివరిస్తూ ఆరు నెలల వరకు తప్పనిసరి తల్లి పాలు పట్టించాలని, ముర్రు పాలు పట్టించడం ద్వారా పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, అంగన్వాడి కేంద్రం అంటే మహిళలకు పుట్టినిల్లు తో సమానమని, అంగన్వాడి లో గర్భవతులకు పోషకాహారం, పిల్లలకు అన్నప్రాసనం, అక్షరాభ్యాసం లాంటి ఎన్నో శుభ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఆడపిల్లల పట్ల వివక్ష చూపవద్దని, ముందస్తు గర్భ లింగ నిర్ధారణ నివారణ చట్టం పిసి పి.ఎన్.డి.టీ యాక్ట్ 1994 గూర్చి వివరించారు. ఆడపిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు తీసుకురావడం జరిగిందని, ఆడపిల్లలు సుకన్య సమృద్ధి యోజన పథకం వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి తేజస్విని, జడ్.పి.హెచ్.ఎస్ హెడ్ మాస్టర్ తులసి, ఎఎన్ఎం విజయ స్వర్ణ, అంగన్వాడి టీచర్స్ బి.సుజాత, అనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబుచే ప్రశంసా పత్రం అందుకున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎరుకల సురేష్

**సూర్య మంథని**



శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు చేతుల మీదుగా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎరుకల సురేష్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. మే 30 న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి, సూరయ్య పల్లె గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు ఎరుకల సురేష్ కు దుద్దిల్ల శ్రీను బాబు ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి, యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంబెద్కర్ చౌరస్తా లో కేక్ కటింగ్ కార్యక్రమంలో శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య 8 ఇంక్లెయిన్ కాలనీ**



ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల బాగోగులు కాంగ్రెస్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి అడిగి తెలుసుకున్నరు. మంచి విద్యను బోధిస్తున్నారా ప్రతిరోజుమంచి భోజనం పెడుతున్నారా పాఠశాలలో చదువుకుంటున్న పేద పిల్లలను సొంత పిల్లల లాగా చూసుకోవాలని వారి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది అని ఉపాధ్యాయులకు విన్నవించినారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నాలాల శుభ్రం పూడికతీతలు

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



గత నెల రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన నీరు నిలవడంతో చెత్తాచెదారం పేర్కొని దుర్వాసన దోమలు పందులతో ఇబ్బంది పడుతున్నామని హనుమాన్ నగర్ ప్రాంత ప్రజలు నాలుగు రోజుల క్రితం డివిజన్ మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి విషయం తెలపడంతో వెంటనే స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించడం జరిగింది.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ డివిజన్ ప్రాంత ప్రజలు మరియు డివిజన్ అధ్యక్షుడు మార్క రాజు ముఖ్య నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



నాగుల పంచమి సందర్భంగా మండలంలోని ఆలయాలు భక్తులతో కిటికిటలాడాయి. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆలయాల్లో శ్రావణ మాసం శుక్రవారం నాగుల పంచమి సందర్భంగా మహిళలు ఉదయం నుండే పుట్టల్లో పాలు పోసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవత కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు .తమ పిల్ల జెల్లా చల్లగా ఉండాలని నాగదేవతను వేడుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ శుక్రవారం నాగుల పంచమి కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ మాసంలో వచ్చే నాగుల పంచమి చాలా విశిష్టమైనదని అర్చకులు తెలుపుతున్నారు.

## యూత్ అధ్యక్షునికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ సన్మానం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన బక్కతట్ల వినీత్ యాదవ్ ను ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీను బాబు వినీత్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై కృషి చేయాలని, నాయకులను, కార్యకర్తలను సమన్వయపరుస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన శ్రీను బాబు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని తన కుటుంబాలను పరామర్శించిన శ్రీను బాబు. మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బాలసాని మొగిలి గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఓడేడు గ్రామంలోని మాజీ ఉప సర్పంచ్ రత్న పద్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, కేశనపల్లి గ్రామంలో పలువురిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, తోటి రఫీ, మండల యూత్ అధ్యక్షులు వినీత్, మాజీ యూత్ అధ్యక్షులు బియ్యని శివకుమార్, కోల విజయ్, సింగనవేణ సమ్మయ్య, గుజ్జ గోపాల్ రావు, అల్లం పాపయ్య, ఎలువాక కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు అందించిన సీఆర్పీ...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



జులై మాసం లో వంద శాతం పాఠశాలకు హాజరైన పెద్దపల్లి బాలికల ప్రభుత్వ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులకు పెద్దపల్లి క్లస్టర్ సీఆర్పీ బాలసాని వెంకటేశం పెన్నులను బహుమతి గా అందించారు. ఈసందర్భంగా బాలసాని వెంకటేశం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువులో వెనకబాటు తనం, చదువంటే భయం పోవాలంటే ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సాహించుటకు చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్పీ వెంకటేశం ను అభినందించారు.

## బేగంపేటలో వైద్యశిబిరం

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేటలోని గొల్లవాడ ప్రజలు కీళ్ళనొప్పులతో కూడిన జ్వరాలతో బాధపడుతుండగా గ్రామస్తుడు దాసరి శివ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో శుక్రవారం బేగంపేటలోని గొల్లవాడలో అధికారులు వైద్యశిబిరం నిర్వహించి రక్త పరీక్షలు చేసి బాధితులకు మాత్రలు అందజేశారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



నాగుల పంచమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని మహిళలు పెద్ద ఎత్తున దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో నాగుల పుట్టకు పాలు పోసి నైవేద్యం సమర్పించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## రవాణా శాఖ భవనానికి కృషి చేస్తా..

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య సిరిసిల్ల టౌన్**



అద్దె భవనంలో కొనసాగుతున్న జిల్లా రవాణా శాఖ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల రవాణా శాఖ కార్యాలయానికి తన వ్యక్తిగత పని నిమిత్తం వచ్చారు.నూతనంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడానికి వచ్చిన ఆది శ్రీనివాస్ కు జిల్లా రవాణా శాఖ అధికారి ఇక్కడి పరిస్థితులను వివరించారు.ఎన్నో ఏళ్లుగా అద్దె భవనంలో కార్యాలయం కొనసాగుతుందని దీని ద్వారా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం టెక్స్టైల్ పార్కులో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు అవసరం ఉన్నదని ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆది శ్రీనివాస్ ఫైల్ తెప్పించుకొని పరిశీలించారు.త్వరలోనే నూతన భవన నిర్మాణానికి నిధుల కేటాయింపు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య ముస్తాబాద్**



అవునూర్ గ్రామం లో అర్హులైన 9 మంది లబ్ది దారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో నక్క దాసరి రవి,సతీష్ చందర్ రావు,బద్ది లక్ష్మ రెడ్డి,బైరి నర్సయ్య,కన మేని శ్రీనివాస్ రెడ్డి,నక్కల సుధాకర్ రెడ్డి, పొన్నాల మోహన్ రెడ్డి,జక్కుల నరసింహులు,ఎండీ నజీర్,బండ అశోక్,ఎండీ అలీ, కుంబాల మల్లారెడ్డి,గుండం సురేష్, దాసరి విశ్వనాథం,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ఘనంగా నవ చండీయాగం

**సూర్య సిరిసిల్ల టౌన్**



లోక కళ్యాణ అర్థం సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో తలపెట్టిన కోటి 8 కుంకుమార్చన పూజలు నేటితో ముగిసాయి చివరి రోజు నవ చండీయాగం నిర్వహించారు. సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీరాజశ్యామల,శ్రీ వారాహి సహిత,శ్రీ లలితా త్రిపుర సుందరీ,శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీనారాయణ దేవాలయాల 3వ వార్షికోత్సవం సందర్భముగా కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన పూజలు జరుగుతున్నాయి.నేటి ముగింపుతో నవ చండీ యాగాన్ని వేదమూర్తులైన బ్రాహ్మణోత్తంల సమక్షంలో చండీయాగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు.మహిళలు భారీగా తరలివచ్చి కుంకుమ పూజలో ఉత్సాహంగా పాల్గొన్నారు.తొమ్మిది రోజులుగా జరిగిన ఈ కార్యక్రమంలో మూడు కోట్ల 16 లక్షల కుంకుమ పూజలు జరిపినట్లు ఆలయ అధ్యక్షుడు రాచ విద్యాసాగర్ గురుస్వామి తెలిపారు.వారం రోజులుగా జరిగిన ఈ కుంకుమ పూజలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కాకుండా చుట్టుపక్కల ఉన్న జిల్లాల నుండి కూడా మహిళలు సుహాసినిలు భారీగా తరలివచ్చినట్లు తెలిపారు.సుమారు 6000 మంది మహిళలు ఈ కుంకుమ పూజలో పాల్గొన్నట్లు తెలిపారు.పూజల్లో పాల్గొన్న మహిళల కు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు విద్యాసాగర్ గురుస్వామి తెలిపారు.లోక కళ్యాణార్థం,సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సజావుగా సాగాలని ఆ అమ్మవారిని వేడుకుంటూ ఈ కోటి కుంకుమార్చన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన తహసిల్దార్ బాధ్యతలు స్వీకరణ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల నూతన తహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన జయంత్ కుమార్.